www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -172 మంగళవారం 23 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌ఘడ్ అంగీకారం



### ఛత్తీస్‌గఢ్‌లో ముంపు పరిహారం చెల్లిస్తామని సర్కారు హామీ

### రాయపూర్‌లో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయిని కలిసిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్ **సెప్టెంబర్ 22ప్రజావినికిడి:** రాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై తలపెట్టిన సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా సమ్మతి తెలియజేసింది. సోమవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సినియర్ అధికారులతో కలిసి రాయపూర్‌లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి కలుసుకుని సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఉన్న అడ్డంకులను మంత్రి ఉత్తమ్ వివరించారు. దాంతో సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌ఓసీ) ఇచ్చేందుకు సిద్ధమని ఛత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ సాయి సూత్రప్రాయంగా అంగీకరించారు.**మిగతాది** 2లో...



# దసరా బోనస్

## సింగరేణి కార్మికులకు రూ.819 కోట్లు బోనస్

### -కాంట్రాక్ట్ కార్మికులకు కూడా..

### జీఎస్టీ నష్టాన్నికేంద్రమే భరించాలి

### రాష్ట్రం రూ.7వేల కోట్లు నష్టపోతుంది

### లాభాల వాటా ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ **సెప్టెంబర్ 22ప్రజావినికిడి:** జీఎస్టీ శ్లాబు రేట్ల కుదింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.7వేల కోట్ల ఆదాయా న్ని కోల్పోతుందనీ, దాన్ని కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్రం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదనీ, .**మిగతాది** 2లో...




## సమస్యలు తీరకుంటే స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించండి



### : కేటీఆర్ పిలుపు

### కేటీఆర్‌ను కలిసిన నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఆర్ఆర్ఆర్ బాధితులు

### ఆర్ఆర్ఆర్ బాధితులు ఐక్యంగా ఉండాలన్న కేటీఆర్

### స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరిస్తే సమస్య ఢిల్లీ వరకు వెళుతుందని వ్యాఖ్య

హైదరాబాద్ **సెప్టెంబర్ 22ప్రజావినికిడి:** ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరించని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన ఆర్ఆర్ఆర్ బాధితులు సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్ఆర్ఆర్ బాధితులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు.**మిగతాది** 2లో...

## వారోత్సవాల వేళ మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...

### ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత హతం?

**ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్**

**భద్రతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి**

**మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు వికల్ప్**

**ఘటనా స్థలం నుంచి ఏకే-47 రైఫిల్ స్వాధీనం**



హైదరాబాద్ **సెప్టెంబర్ 22ప్రజావినికిడి:** మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మిగతా 2లో...

## కెటిఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

### ఫోన్ ట్యాపింగ్ నిందితుల వాంజ్మూలం ఆధారంగా ఆరోపణలు



హైదరాబాద్ **సెప్టెంబర్ 22ప్రజావినికిడి:** కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా పై కేంద్రమంత్రి బండి సంజయ్ కౌంటర్ దాఖలు చేశారు. బండి సంజయ్ కుమార్ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్న ప్రధాన అంశాలు.. తాను చేసిన వ్యాఖ్యలు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఉన్నాయని బండి సంజయ్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల కోసం ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయని నిందితులు ఒప్పుకున్నారని అఫిడవిట్‌లో తెలిపారు..**మిగతాది** 2లో...

## ఆక్రమణల తొలగింపులో వెనక్కి తగ్గం

### ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ

### హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి



# మరోమారు కుంభవృష్టి

### భారీ వర్షంతో తల్లడిల్లిచన రాజధాని

### భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు -పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు

హైదరాబాద్ **సెప్టెంబర్ 22ప్రజావినికిడి:**రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుముకున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు- అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు- జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. .**మిగతాది** 2లో...





2లో.

## స్వదేశీ ఉత్పత్తులనే విక్రయించండి

- జీఎస్టీ సంస్కరణలు... లేఖను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ
- ఈరోజు నుంచి దేశవ్యాప్తంగా జీఎస్టీ పండుగ మొదలైందని వెల్లడి
- జీఎస్టీ సంస్కరణలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయన్న మోదీ
- ప్రజలు స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలన్న నరేంద్ర మోదీ

# స్వదేశీ ఉత్పత్తులనే విక్రయించండి

## ● జీఎస్టీ సంస్కరణలు... లేఖను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణలపై ఒక లేఖను విడుదల చేశారు. ఈరోజు నుంచి దేశవ్యాప్తంగా జీఎస్టీ పండుగ ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణలు రాబోయే తరాల ప్రజల్లో పొదుపును పెంచుతాయని ఆయన అన్నారు. ఈ సంస్కరణల ద్వారా రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులు, ఎంఎస్ఎంఈలతో సహా అన్ని వర్గాల ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతుందని హామీ ఇచ్చారు.జీఎస్టీ సంస్కరణలు ఆర్థిక వృద్ధితో పాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని, ప్రతి రాష్ట్రం యొక్క ప్రగతిని వేగవంతం చేస్తాయని ఆయన వెల్లడించారు. ఆర్థిక వ్యవస్థ సరళీకృతం కావడంతో పాటు వ్యాపార నిర్వహణ సులభతరం అవుతుందని తెలిపారు. తమ ప్రభుత్వ కార్యక్రమాల కారణంగా కొన్నేళ్లలోనే 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు.ఆదాయపు పన్నును రూ. 12 లక్షల వరకు మినహాయించడం, జీఎస్టీ సంస్కరణల వంటి కార్యక్రమాలతో ప్రజలకు ఒక్క ఏడాదిలోనే రూ. 2.50 లక్షల కోట్ల డబ్బు ఆదా కానుందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలు స్థానిక తయారీ రంగాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. దుకాణదారులు స్వదేశీ తయారీ ఉత్పత్తులనే విక్రయించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. ప్రజలు కూడా స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రాష్ట్రాలు పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పించాలని సూచించారు.

## వారోత్సవాల వేళ మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...

(మొదటి పేజీ తరువాయి)

ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు వికల్ప్ కూడా ఉన్నట్లు బలమైన ప్రచారం జరుగుతోంది.వివరాల్లోకి వెళితే, నారాయణపూర్ జిల్లాలోని అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో ఒకరు కీలక నేత వికల్ప్ అని అధికారులు అనుమానిస్తున్నారు.ఈ ఘటనపై బస్తర్ ఐజీ సుందర్ రాజ్ స్పందించారు. ఘటనా స్థలం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో పాటు మరికొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన ధృవీకరించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని, ఆపరేషన్ పూర్తయ్యాక మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు. పార్టీ వారోత్సవాల సమయంలో కీలక నేత హతమయ్యాడన్న వార్త మావోయిస్టు వర్గాల్లో కలకలం రేపుతోంది.

# కెటిఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర అభివృద్ధిలో కేటీ-ఆర్ పాత్ర గురించి తనకు తెలియదని బండి సంజయ్ పేర్కొన్నారు. కేటీఆర్ తెలంగాణను అత్యంత సంపన్న రాష్ట్రంగా మార్చారన్న పిటిషనర్ వాదనను ఆయన తోసిపుచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అవకతవకలు జరిగాయని బండి సంజయ్ ఆరోపించారు. 2014 నుండి 2023 నవంబర్ వరకు రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయని, అలాగే పెండింగ్

బిల్లులు కూడా పెరిగాయని ఆయన తెలిపారు. ఈ కేసులో కోర్టు ఇంజంక్షన్ మంజూరు చేస్తే, అది వాక్ స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడినందుకు తన భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదని ఆయన వాదించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీ-ఆర్ ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి ప్రతిపక్ష నాయకులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తల ఫోన్‌లను ట్యాప్ చేయడానికి ఆదేశించారని బండి సంజయ్ ఆరోపించారు. కేటీ-ఆర్ కోరిన రూ. 10 కోట్లు-చెల్లించాల్సిన అవసరం లేదని బండి సంజయ్ అన్నారు. తాను చేసిన వ్యాఖ్యలు నిందితుల వాంగ్మూలం, ప్రభుత్వ పబ్లిక్ డాక్యుమెంట్ల ఆధారంగా ఉన్నందున క్షమాపణలు చెప్పడానికి కూడా నిరాకరించారు.

# సమస్యలు తీరకుంటే

## స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తే మీ సమస్య ఢిల్లీ వరకు వెళుతుందని ఆయన అన్నారు. సమస్యలపై మాట్లాడటానికి తమకు అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు. కత్తి వాళ్ల చేతిలో పెట్టి యుద్ధం బీఆర్ఎస్‌ను చేయమంటే ఎలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల భూముల్లో నుంచి రోడ్డు వెళ్లకుండా అలైన్‌మెంట్ మార్చడం కొత్తేమీ కాదని అన్నారు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు వేసినప్పుడు కూడా అష్టవంకర్లు తిప్పారని విమర్శించారు.

గతంలో ఓఆర్ఆర్‌కు భూసేకరణ సమయంలో భూమికి బదులు భూమిని ఇచ్చారని గుర్తు చేశారు. ట్రిపుల్ ఆర్ వల్ల భూమి కోల్పోతున్న రైతులకు భూమి కావాలంటే పోరాటం చేయవచ్చని కేటీఆర్ అన్నారు. అలైన్‌మెంట్ శాస్త్రీయంగా ఉండాలని ఉద్యమం చేద్దామని ఆయన అన్నారు.

# ఆక్రమణల తొలగింపులో వెనక్కి తగ్గం

## ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ

## హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్ **సెప్టెంబర్ 22ప్రజావినికిడి::** ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామని హైడ్రా (ఐ÷ూసశ) కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు- తెలిపారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. ఆరు చెరువులకు పూర్తిగా పునరుజ్జీవం కల్పించినట్లు- వివరించారు. గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఆదివారం అక్కడి ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలనే తొలగించాం. ఇందులో నకిలీ పట్టాలు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించాం. ప్రస్తుతం 51 డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయి. త్వరలోనే 72కు పెంచుతాం. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీ-మ్స్ ఉన్నాయి. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నాం. వాటిలో పూడిక తొలగింపును ముమ్మరం చేశాం. వర్షం నీరు చెరువుల్లోకి వెళ్లే పరిస్థితి, నీరు నిల్వ చేసే పరిస్థితి లేదు. కాంక్రీ-టైజేషన్ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదు. అధిక కాలుష్యం వల్ల నగరాల్లోనే వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. భవిష్యత్ అంతా యువతరానిదే కాబట్టి పార్కులు, చెరువుల గురించి జన్ జడ్ ఆలోచించాలని రంగనాథ్ సూచించారు.

# దసరా బోనస్

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఐదేండ్ల వరకు కేంద్రం వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటన కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటాలో 34 శాతాన్ని బోనస్‌గా ప్రకటిం చారు. దీనికోసం రూ.819 కోట్లు కేటాయిం చామని వివరిం చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సంస్థ మొత్తం నికర లాభాలు రూ. 6,394 కోట్లు కాగా, దానిలో కొత్త ప్రాజెక్టుల కోసం 4,034 కోట్లు కేటాయించామని చెప్పారు. మిగిలిన రూ.2,360 కోట్లు నికర లాభాల్లో 34 శాతం సొమ్మును (రూ.819 కోట్లు) లాభాల వాటా బోనస్‌గా చెల్లిస్తున్నామని చెప్పారు. సంస్థలోని 41 వేల మంది పర్మినెంట్ కార్మికులకు సగటున ఒక్కొక్కరికి రూ. 1,95,610 లక్షలు బోనస్‌గా వస్తుం దనీ, గతేడాదితో పోలిస్తే రూ.8,289 అధికంగా బోనస్ చెల్లిస్తున్నామన్నారు.అలాగే సంస్థలోని 30 వేలమంది కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున బోనస్ ఇస్తామన్నారు. గత ఏడాది వీరికి రూ.5వేలు చొప్పున బోనస్ చెల్లించామని తెలిపారు. తెలంగాణలో గనులన్నీ సింగరేణికే దక్కేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సత్తుపల్లి, కోయగూడెం ఓపెన్ కాస్ట్ బ్లాకులను వేలంపాటలో ప్రయివేటు వ్యక్తులు పొందారనీ, ఇది సింగరేణికి తీవ్ర నష్టాన్ని తెచ్చిపెట్టిందని చెప్పారు. వీటిని కూడా సింగరేణికి కేటాయించాలని కార్మికులు కోరారనీ, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆ ప్రయత్నం చేస్తామన్నారు. ప్రయివేటు సంస్థలతో ధీటుగా సింగరేణి సంస్థ అభివృద్ధి చెందాలనీ, దానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఓపెన్ మార్కెట్లో ఇతరుల కంటే తక్కువ ధరకు బొగ్గు అమ్మే స్థాయికి సంస్థ ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంపాటలో పాల్గొని కొత్త బ్లాకులు సాధించాలని సింగరేణికి దిశానిర్దేశం చేశారు. కీలక ఖనిజాన్వేషణ రంగంలో సంస్థ ముందడుగు వేసిందని అభినందించారు. సంస్థ భవిష్యత్ విస్తరణ, అభివృద్ధి కోసం నికర లాభాల్లో రూ. 4,034 కోట్లు కొత్త ప్రాజెక్టుల కోసం కేటాయించామన్నారు. సంస్థ అభివృద్ధికి కార్మికులు, కార్మిక సంఘాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వాగతోపన్యాసం చేసిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో ఒడిశా రాష్ట్రంలో నైని బ్లాకును సాధించామనీ, కీలక ఖనిజాన్వేషణ రంగంలోకి ప్రవేశించామని తెలిపారు. కేంద్రం నిర్వహించే కొత్త బ్లాకుల వేలంలో కొత్త కొత్త బొగ్గు బ్లాకుల్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ 2వేల సంవత్సరం నుంచి లాభాల వాటా బోనస్‌ను కార్మికులకు చెల్లిస్తున్నదని తెలిపారు. ఏటా ఆ శాతం పెరుగుతూ వస్తున్నదని చెప్పారు. కోల్ ఇండియా ప్రకటించే బోనస్‌ను దీపావళికి పంపిణీ చేస్తామన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాలరావు, షబ్బీర్ అలీ, పార్లమెంటు సభ్యులు పి. బలరాంనాయక్, రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, శ్రీమతి మట్టా రాగమయి, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ, గడ్డం వినోద్, దానం నాగేందర్, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్ జనక్‌ప్రసాద్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహులు, సింగరేణి డైరెక్టర్లు కే వెంకటేశ్వర్లు, ఎం తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ బి వెంకన్న, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ టి. శ్రీనివాస్, జనరల్ మేనేజర్ పర్సనల్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సమ్మక్క సాగర్ కు ఛత్తీస్‌ఘడ్ అంగీకారం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఛత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ సాయి సానుకూల ప్రతిస్పందనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం ప్రాజెక్టు సాధనలో కీలక మలుపు అని మంత్రి ఉత్తమ్ అభివర్ణించారు. ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాస బాధ్యతను పూర్తిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని వివరిస్తూ ఒక పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఎన్‌ఓసీ అనేది కేంద్ర జల సంఘం ఆమోదం పొందడానికి అవసరమైన చివరి అంతర్రాష్ట్ర అనుమతిగా ఉందన్నారు. ఎన్‌ఓసి లేకుండా సమ్మక్కసాగర్ ప్రాజెక్టు ముందుకు సాగలేదని ఆయన స్పష్టం చేశారు.

ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి వద్ద పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమ్మక్కసాగర్ బ్యారేజ్ ములుగు జిల్లాలోని తుపాకులగూడెంలో నిర్మాణంలో ఉందని వివరించారు. 83 మీటర్ల పూర్తి రిజర్వాయర్ లెవల్ వద్ద 6.7 టిఎంసిల నిల్వ సామర్థ్యంతో రూపకల్పన చేయబడిన ఈ ప్రాజెక్టు ఇంద్రావతి సంగమం దిగువన గోదావరి నదిపై ఉందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా బీడు భూములు, ఫ్లోరైడ్ ప్రభావిత జిల్లాలుగా ఉన్న నల్లగొండ, వరంగల్‌లోని ప్రాంతాలకు తాగునీటి, సాగునీటి అవసరాలను తీర్చేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన జరిగినట్లు ఆయన వివరించారు. తాగునీటి కొరతను మాత్రమే కాకుండా భారీ స్థాయిలో సాగునీటి ప్రయోజనాలను కూడా ఈ ప్రాజెక్టు అందిస్తుందన్నారు.ప్రాజెక్టు ప్రణాళికల ప్రకారం, సమ్మక్కసాగర్ ప్రాజెక్టు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండో స్టేజి కింద 1.78 లక్షల హెక్టార్ల ఆయకట్టును స్థిరపరచడమే కాకుండా రామప్ప-పాకాల లింక్ కెనాల్ కింద 12,146 హెక్టార్ల కొత్త ఆయకట్టును సృష్టిస్తుందని వివరించారు. ఈ అదనపు సాగునీటి సామర్థ్యం వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, జనగామ ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రైతులు సుదీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న అనిశ్చిత పరిస్థితులకు ఇది శాశ్వతపరిష్కారం అవుతుందని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

తాగునీటి అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ నల్లగొండ, వరంగల్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు అధిక ఫ్లోరైడ్ కారణంగా భూగర్భజల కలుషితం వల్ల చాలా కాలంగా ప్రభావితమవుతున్నాయని తెలిపారు. భూగర్భజలాలపై ఆధారపడడం తగ్గించడానికి గోదావరి ఆధారిత సురక్షితమైన నీటిని అందించడానికి సమ్మక్కసాగర్ ప్రాజెక్టు ప్రతిపాదన చేసినట్లు వివరించారు. సాగునీరు, తాగునీటి అవసరాలను ఏకకాలంలో తీర్చడం ద్వారా తెలంగాణలో లక్షలాది మందికి ఈ ప్రాజెక్టు ప్రాణాధారంగా మారుతుందని భావిస్తున్నట్లు వెల్లడించారు. బ్యారేజ్‌తో పాటు ప్రాజెక్టులో విస్తృత సహాయక మౌలిక వసతులు ఉన్నాయి. కమాండ్ ప్రాంతాలకు నీటిని తరలించడానికి యాక్సెస్ ఛానెళ్ళు, గ్రావిటీ కెనాల్స్ ఉండేలా ప్రణాళిక చేశారు. భారీ పరిమాణంలో నీటి ప్రవాహాన్ని నిర్వహించడానికి మూడు పంప్ హౌస్‌లు, డెలివరీ సిస్టమ్ కూడా ఉన్నాయి. దాదాపు 90 కిలోమీటర్ల టన్నెల్ నెట్‌వర్క్ తో ఇది నాలుగు టన్నెల్‌లుగా ఈ ప్రాజెక్టును విభజించారు. ఒక్కోటి 8 మీటర్ల వ్యాసంతో, 182 క్యూసెక్స్ ప్రవాహ సామర్థ్యాన్ని సరఫరా చేస్తుంది. ఈ టన్నెల్‌లు, క్రాస్ డ్రైనేజ్ పనులు, నియంత్రణలు మరియు కాలువలపై రోడ్డు వంతెనలు ప్రాజెక్టు ఇంజనీరింగ్ రూపకల్పనకు వెన్నెముకగా నిలుస్తాయి.

# మరోమారు కుంభవృష్టి

(మొదటి పేజీ తరువాయి)

జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చిబౌలి, హై-టె-క్ సిటీ-, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్-రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు-హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న మయన్మార్-దక్షిణ బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లోనున్న తమిళనాడును ఆనుకొని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.

# దమ్ముంటే బిల్డర్లు...నాయకులు ఆక్రమణలు కూల్చండి

### పేదల ఇల్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా

### ఇందిరమమ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా

### పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త

### గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల



మేడ్చల్,హైదరాబాద్ **సెప్టెంబర్ 22ప్రజావినికిడి:** హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు.గాజుల రామారంలో బ్రోకర్లు ఉంటే అరెస్ట్ చేయండి.. డబ్బులు రికవరీ చేయండి... కానీ పేదల జీవితాలతో ఆడుకోవద్దని కోరారు. పేదల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతాపం చూపొద్దని హితవు పలికారు. సోమవారం ఈటెల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు-, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా రూ.2500, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ పేదల గూడును మాత్రం చెదరగొడుతున్నారని మండిపడ్డారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మీదనో కోపంతోని పేదల ఇళ్లను కూల్చవద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను హైడ్రా కూలగొట్టింది. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటు-న్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటు-న్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు.

### నాగోల్ జైపూరి కాలనీ లోని బ్లైండ్స్ కాలనీ లో

# వివాహిత ఆత్మహత్య..

## కుటుంబంలో కలకలం..



**ప్రజావినికిడి, (నాగోల్):**
మహబూబాబాద్ జిల్లా రెడ్డాల గ్రామానికి చెందిన మహిళ నాగోల్ లోని జైపూరి కాలనీ లో ని బ్లైండ్స్ కాలనీలో ఆత్మహత్య చేసుకోవడం ఆ ప్రాంతంలో సంచలనం సృష్టించింది.సోంల తండాకు చెందిన బోడ రవి (40) తన భార్య బోడ స్వరూప (35)తో 20 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారు.వీరికి ఒక కుమార్తె,ఒక కుమారుడు ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అదే గ్రామానికి చెందిన బానోత్ అనిల్ కుమార్ (24)తో స్వరూపకు పరిచయం ఏర్పడి తరచూ కలుసుకోవడం,ఆ కారణంగా భార్యాభర్తల మధ్య విభేదాలు ఏర్పడ్డాయి, కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఏర్పడటం వంటి సమస్యలతో రవి పోలీసులకు ఫిర్యాదు చేశారు.గ్రామ పెద్దలు ఈ విషయం దృష్టికి తీసుకెళ్లినా,అనిల్ ప్రవర్తనలో మార్పు రాలేదని ఆయన తెలిపారు.ఇటీవలి రోజుల్లో అనిల్ తండ్రి బానోత్ కిషన్ అదేవిధంగా అతని తమ్ముడు బానోత్ రెడ్డి, స్వరూపను ఆమె మెడలో ఉన్న బంగారు ఆభరణాలు, మంగళసూత్రం ఇవ్వమని ఒత్తిడి చేశారు.అప్పుడు ఆమె నిరాకరించిందని రవి వెల్లడించారు.రెండు రోజుల క్రితం అనిల్ మాయమాటలు చెప్పి స్వరూపను హైదరాబాద్‌కు రప్పించాడని, సెప్టెంబర్ 20న ఆమె ఇంటి నుండి వెళ్లిపోయిందని రవి తెలిపారు.సెప్టెంబర్ 21 ఉదయం రవి తన భార్యకు ఫోన్ చేయగా, స్వరూప తాను అనిల్‌తో ఉన్నానని చెప్పింది.అదే రోజు రాత్రి 11.35 గంటలకు పోలీసులు ఆమె మరణించినట్లు వెల్లడించారు.తక్షణమే కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌కు చేరుకున్న రవి,నాగోల్ జైపూరి కాలనీలోని బ్లైండ్స్ కాలనీ లో అనీల్ అద్దె ఇంట్లో స్వరూప బాత్రూంలో ఉరివేసుకొని మృతిచెందినట్లు గుర్తించారు.తన భార్య మరణానికి బానోత్ అనీల్,బానోత్ కిషన్,బానోత్ రెడ్డి బాధ్యులని రవి ఆరోపిస్తూ,వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ద

# సెక్యులరిజం అంటే ఇదేనా..?

## హిందువుల పండుగలకు వడ్డింపులు ముస్లింలకు కానుకలా..?

### బిజెపి నాయకురాలు ఎం.రాజేశ్వరి..




**ప్రజావినికిడి,(మెట్టుగూడా):**
దసరా పండుగకి ప్రత్యేక బస్సుల పేరిట బస్సు చార్జీలపై 50 శాతం వడ్డించడం సరికాదని ముస్లింలకు హజ్ యాత్రకు క్రైస్తవులకు బేతల్హేమ్ కు రాయితీలు ఇచ్చి హిందువుల పండగలకు ప్రత్యేకం పేరిట దోచుకోవడం మానుకోవాలని అన్ని మతాలను సమానంగా చూడడం అంటే ఇదేనా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి ఓబీసీ మోర్చా రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో హిందూ మహిళలు కోటి 30 లక్షల మంది ఉండగ కేవలం 65 లక్షల మంది డ్వాక్రా మహిళలకు మాత్రమే రెండేసి చీరల చొప్పున పంచుతామని ఆర్భాటాలు పలకడం సరికాదని 2023లో ఎన్నికల కోడ్ కు ముందు నిలిపివేసిన బతుకమ్మ చీరలను ఇప్పటివరకు పంపిణీ చేయలేదని ముస్లింలకు రంజాన్ కు క్రైస్తవులకు మాత్ర కిట్లు పంచారని మరి హిందూ మహిళలు ఏం పాపం చేశారని బతుకమ్మ చీరల పంపిణీని నిలిపివేశారని అన్నారు.ఒకవేళ హిందూ మహిళలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మూడేసి చొప్పున పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాక ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన స్కీం కింద ఒంటరి మహిళకు 50,000 రేవంతన్నాక సహారా మిస్కిన్ కేలియే కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయలు గ్రాంటు మరియు మోపెడును ఇస్తామని ప్రకటించడం సిగ్గుచేటని హిందూ మహిళలకు ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటని హిందూ మహిళలు మహిళలు కారా అని నిలదీశారు.2023 ఎన్నికల కంటే ముందు తెలంగాణ మహిళలకు 500 కే సిలిండర్ తులం బంగారం ప్రతి మహిళకు 2500 నగదు 4 వేలు ఆసరా పింఛన్లు మహిళలకు స్కూటీలు పంపిణీ రైతు భరోసా 15000 రెండు లక్షల రుణమాఫీ అంబేద్కర్ అభయహస్తం కింద దళితులకు 12 లక్షలు రాజీవ్ యువ వికాసం లాంటి పథకాలు అమలు చేస్తామని చేయలేదని అవన్నీ పూర్తయ్యాకనే కొత్త పథకాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. త్వరలో రానున్న మునిసిపల్,స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వరాల జల్లులు కురిపిస్తున్నారని ఇలాంటి మోసపూరిత ప్రకటనల ద్వారా పథకాల ద్వారా తెలంగాణ ప్రజలు మరోసారి మోసపోవద్దని కోరారు.

# బైకు దొంగల ముఠా అరెస్ట్

## ఐదు బైక్ లను కూడా స్వాధీనం



**ప్రజావినికిడి,(శంషాబాద్):** సెప్టెంబర్ **22,**ఇంటి ముందు పార్కు చేసిన బైక్ ను దొంగిలిస్తున్న దొంగల ముఠాను శంషాబాద్ పోలీసులు పట్టుకున్నారు. శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 19న పాలమాకుల గ్రామానికి చెందిన సారా రాకేశ్ ఇంటి ముందు పార్క్ చేసిన స్ప్లెండర్ బైక్ (టీఎస్ 07ఎఫ్.జే 4226) ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని, ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన శంషాబాద్ పోలీసులు విచారణ చేపట్టారు. మియాపూర్ కి చెందిన ఇద్దరు నిందితులు సంతోష్ దాస్ (కుమార్),రాఘవేంద్ర (పండు),మైలారం శివ కుమార్ అను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి స్ప్లెండర్ బైక్ ను, మరియు ఇతర పోలీస్ స్టేషన్ పరిధిలలో దొంగలించిన 04 బైక్ లను కూడా స్వాధీనం చేసుకొని వారిని జుడీషియల్ రిమాండ్ నిమిత్తం చంచల్ గూడ జైలుకి పంపడం జరిగింది.నిందితులపై శంషాబాద్ పోలీస్ స్టేషన్ తో పాటు,ఇతర పోలీస్ స్టేషన్ లో కూడ బైక్ దొంగతనం చేసిన కేసులు ఉన్నవి అని పోలీసుల విచరణలో తెలినది.కేసు విచారణలో ప్రతిభ కనబరిచిన నరసింహ నాయక్ సబ్ ఇన్స్పెక్టర్ ని,పోలీస్ స్టేషన్ సిబ్బంది విజయ్ కుమార్,ప్రేమ్ కుమార్ రెడ్డి లను శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, అభినందించడం జరిగింది.

## వర్షానికి ధ్వంసం అయిన నివాసలను పరిశీలించినమాజీ మేయర్ చిగిరింత పారిజాత..



**ప్రజావినికిడి,(మహేశ్వరం):**
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 30వ డివిజన్ రోమా 4 కాలనిలో నిన్న కురిసిన భారీ వర్షానికి ధ్వంసం అయిన నివాసాలను పరిశీలించిన మాజీ మేయర్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి వెంటనే జేసీబీ ద్వారా మరమ్మత్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి,గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శివారు ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం..

### భారీ స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మించాలి..అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి..

### జోనల్ కమిషనర్ తో కలిసి ముంపు కాలనీలో పర్యటించిన: కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
బి.యన్ రెడ్డి నగర్ డివిజన్లోని శివారు ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం చేయాలని బి.ఎన్.రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలతో వినూత్న కాలనీ,గాంధీ నగర్ సౌత్, అఖిలాండేశ్వరి కాలనీ, స్నేహమయి నగర్ కాలనీ,పివిఆర్ కాలనీ,పద్మావతి కాలనీ,తదితర కాలనీలు,అలాగే గాయత్రి నగర్ పరిసర కాలనీలో ముంపుకు గురైన నేపథ్యంలో సోమవారం ఆయన ఆయా కాలనీలో పర్యటించారు. సిబ్బందితో సహాయక కార్యక్రమాలు చేయించారు. జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఏఎస్ ని పిలిపించి సమస్యను వివరించి ముప్పు కాలనీలో తిప్పి చూపించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,గుర్రం గూడా అడవి ప్రాంతం నుంచి భారీ వరద రావడంతో అడ్డుగా ఉన్న కట్ట తెగి వినూత్న కాలనీకుండా వరద నీరు ప్రవేశించింది అన్నారు.తద్వారా వినూత్న నగర్ గాంధీనగర్ సౌత్ అఖిలాండేశ్వరి కాలనీ స్నేహమే నగర్ పివిఆర్ కాలనీ పద్మావతి కాలనీలు నీట మునిగేయన్నారు. దీనికి



శాశ్వత పరిష్కారం చేయాలని జోనల్ కమిషనర్ కు సూచించారు.భారీ స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం ద్వారా వరదను అరికట్టవచ్చని తెలిపారు.వినూత్న నగర్ లో ప్రారంభించి కింద ఉన్న కాలనీలో మీదుగా సామనగర్ వరకు స్ట్రోమ్ వాటర్ డ్రైన్ తీసుకెళ్లి అక్కడ కలపాలని సూచించారు. సుమారుగా 8 కోట్ల వరకు దీనికి ఖర్చు అవుతుందని ఆ నిధులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అలాగే డివిజన్లోని కాలనీల పట్ల అధికారులు నిర్లక్ష్యం విడాలన్నారు భారీ వర్షాల నేపథ్యంలో ముంపు వచ్చే ప్రమాదం ఉందని తాము ఇప్పటికే సూచించిన చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారన్నారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని హెచ్చరించారు మరియు లోతట్టు కాలనీలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాము ఎప్పుడూ వెన్నంటే ఉంటామని భరోసా ఇచ్చారు.తాత్కాలిక సహాయ చర్యలు కొనసాగుతాయని తెలిపారు.హైడ్రా సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఎక్కడ ముంపు మొదలైన వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి ముంపు సమస్య రాకుండా నిధులు మంజూరు చేయాలని అందుకు తగిన విధంగా డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ను రూపొందించి కార్యాచరణ ప్రారంభించాలని జోనల్ కమిషనర్ ని కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వెంటనే స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ అశోక్ రెడ్డి,డి ఈ దామోదర్ రెడ్డి నగర్, ఏఈకార్తీక్, జలమండలి మేనేజర్ సిరివెన్నెల,ఇరిగేషన్ విభాగం ఏ ఈసతీష్ కుమార్ మరియు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, కాలనీ సభ్యులు తదితరులు ఉన్నారు.

### కమ్మదనం గ్రామంలో యూనియన్ పేరు చెప్పి

# దౌర్జన్యంగా మిల్లర్ ఎత్తుకెళ్లిన వైనం

### స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితుడు -యూనియన్ ముసుగులో దౌర్జన్యాలు

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి ఫరూక్‌నగర్ మండలం కమ్మదనం గ్రామంలో యూనియన్ పేరుతో కొంతమంది దౌర్జన్యం కలకలం రేపింది.
బాధితుడు ఆర్ నరసింహులు ఇంటి నిర్మాణ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం తన వృత్తిలో భాగంగా వినియోగదారుడి నిర్మాణ పనుల్లో మిల్లర్‌తో పనులు కొనసాగిస్తుండగా, కొంతమంది వ్యక్తులు అకస్మాత్తుగా అక్కడికి చేరుకొని మొదటగా పౌరుష పదజాలాలతో బెదిరింపులకు పాల్పడ్డారు,అదే కాకుండా మిల్లర్‌ను ట్రాక్టర్ సహాయంతో బలవంతంగా ఎత్తుకెళ్లారు. మీరెవరు.? ఎందుకు తీసుకెళ్తున్నారు?అని ప్రశ్నించగా,మేము యూనియన్ సభ్యులం..లక్ష రూపాయల ఫైన్ చెల్లిస్తేనే మీ మిల్లర్‌ను తిరిగి ఇస్తాం..అని సూటిగా సమాధానం ఇచ్చారని నరసింహులు వాపోయారు.ఈ దౌర్జన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన,వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం ఏమిటని? ఎలా దౌర్జన్యం చేసే అధికారం ఎవరిచారని, వాపోయాడు. మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేసే హక్కు ఎవరు ఇచ్చారు?



అని ప్రశ్నించారు.ఈ ఘటన వెనుక కొందరు కాంట్రాక్టర్ల ప్రోద్బలం ఉందని, ఆ కాంట్రాక్టర్లు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పనులు చేస్తూ, మాలాంటి కార్మికులను ఇబ్బందులకు గురి చేయటం అన్యాయం అన్నాడు. వీరి వెనుక బడా నేతల ఆశీర్వాదం ఉందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయని బాధితుడు ఆరోపించారు. ఏదైనా



సమస్య ఉంటే చట్టబద్ధ మార్గంలో పరిష్కరించుకోవాలి. కానీ ఈ విధంగా దాడులు,బెదిరింపులు, పనిముట్ల ఎత్తుకెళ్లడం ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదు” అని నరసింహులు అన్నాడు.ప్రస్తుతం కేసు షాద్ నగర్ పోలీసుల చేతిలో ఉంది అని,నాకు న్యాయం చేయాలని పోలీసులను కోరినట్లు తెలిపాడు.లేని పక్షంలో న్యాయపోరాటం చేస్తామన్నారు.

# రావిర్యాల బ్రిడ్జి రూ. 3.5 కోట్లతో ప్రారంభం

### బ్రిడ్జి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ -నాలుగు అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ

### చౌదరిగూడెంలో కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నేను ఓటు అడిగితే కాదనకుండా నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించారు. ఆరోజు మీరు బ్రిడ్జి కావాలని నన్ను కోరారు.నేడు మీ రుణం తీర్చుకునే అవకాశం వచ్చింది రూ 3.5 కోట్లతో బ్రిడ్జి పనులు మంజూరు చేసి ప్రారంభిస్తున్నానని రావిర్యాల గ్రామస్తులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.సోమవారం జిల్లేడు చౌదరిగుడ మండల పరిధిలోని రావిర్యాల గ్రామంలో బ్రిడ్జి ఏర్పాటు కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రావిర్యాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు మీకు ఏదైతే హామీ ఇచ్చానో.. ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నానని అన్నారు. రావిరాల నాకు పుట్టినిల్లు లాంటిదని ఇక్కడ ఏ అవసరం వచ్చినా అన్ని విధాల ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరు విషయంలో ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని షాద్ నగర్ నియోజకవర్గంలో అర్హులకు సరిపడ మంజూరు అయ్యాయని మొదటి విడతగా కొన్ని మంజూరు అయ్యాయని విడుదలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి తీరుతానని అన్నారు. ఎన్నో కష్టాలను అధిగమించి ప్రభుత్వం ముందుకు సాగుతుందని మీరందరూ సహకరించి..వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆయన కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా 2 లక్షల రుణమాఫీ చేశామని ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని రేషన్ కార్డులు మంజూరు చేశామని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఇలా ఒక్కొక్కటిగా అన్ని కార్యక్రమాలు నెరవేరుస్తూ వస్తున్నామని ఎవరు ఏ సంక్షేమ పథకానికి దూరం కాకుండా చూసే బాధ్యత నేను తీసుకుంటానని ఆయన అన్నారు.అదేవిధంగా పాఠశాల భవనం శిథిలావస్థలో ఉన్నట్లు నా దృష్టికి వచ్చిందని ప్రస్తుతం ఒక భవనాన్ని నిర్మిస్తామని అవకాశాన్ని బట్టి నాలుగు అదనపు గదులు నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తుందని అన్నారు.గత పది లీలలు మీరు గమనించారు మీరు ఎలాంటి సంక్షేమ పథకాలు పొందారో నేడు 15 నెలల్లో తెలుస్తుంది మీరు ఎలాంటి సంక్షేమ పథకాలు పొందారు వాటి మార్పును గమనిస్తే రాష్ట్రప్రభుత్వం ఎంత మేర కృషి చేస్తుందో అర్థం అవుతుందని అన్నారు.గ్రామాల్లో ఏ సంక్షేమ కార్యక్రమాలు అవసరం ఉన్న గ్రామస్తులందరూ చైతన్యవంతులుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పనులను తప్పకుండా నిర్వహిస్తానని అన్నారు రాగిరెల గ్రామస్తులు మీ అవసరాలను బట్టి ఒక పేపర్ పై మీ సమస్యలు రాసి ఇవ్వాలని వాటిని తీర్చే బాధ్యత నాదని ఆయన అన్నారు.ఏదైనా సందర్భంలో మా నాయకులు పట్టించుకోకపోయినా నా దృష్టికి తీసుకురావాలని అన్నారు.నేను గ్రామానికి సేవ చేయాలి అన్న ఉద్దేశంతోనే వచ్చానని మీ అవసరాన్ని తప్పకుండా తీర్చి ముందుకు సాగుతానని అన్నారు. రావిరాల గ్రామానికి చెందిన రిపోర్టర్ రవి గ్రామంలో నుంచి ప్రమాదకరంగా విద్యుత్తు లైన్ ఉందని నా దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించి ఆ విద్యుత్ లైన్ ను తొలగించడానికి పోల్స్ వేయించానని అన్నారు.గ్రామానికి ఏ విద్యుత్ సమస్యకు సంబంధించిన పరిష్కార మార్గమైన వెంటనే మంజూరు చేస్తానని.గత ప్రభుత్వం రాసాని అపోలకుప్పగా మార్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని వాటన్నింటిని అధిగమించి సంక్షేమ పథకాలు అందిస్తూ వస్తున్నామని ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు,కొందుర్గు అధ్యక్షుడు కృష్ణారెడ్డి,దామోదర్ రెడ్డి,ఆంజనేయులు, జాకారం చంద్రశేఖర్,వెంకట నరసింహారెడ్డి, నర్సింలు, సత్యనారాయణ రెడ్డి, బాలరాజ్,గోపాల్, భాస్కర్, శివకుమార్,సురేందర్,నీలయ్య, రామచందర్,పిట్ట రజిత,పీర్జాపూర్ నర్సింలు,అన్వర్, భాస్కర్,రామకృష్ణ, జగన్, జంగయ్య,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**
మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాసిల్దార్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**మొత్తం 3,60,500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ - బీఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా చెక్కులు అందజేత**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిపారసు మేరకు ఉమ్మడి మహబూబ్ నగర్ లో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సి కార్యాలయం షాద్ నగర్ లోని అంబేద్కర్ కాలనీకి చెందిన డోలు శివకుమార్,ఫరూక్ నగర్ మండలం హాజిపల్లి గ్రామానికి చెందిన చించేటి చెన్నయ్య,నందిగామ గ్రామానికి చెందిన వాస శామంత,అప్పరెడ్డి గూడ గ్రామానికి చెందిన గడ్డం లావణ్య,జంగోనిగూడ గ్రామానికి చెందిన జంగ రాజు,
నర్సాప్పగూడ గ్రామానికి చెందిన నీరటి సిద్దయ్య,
బాల్ నగర్ మండల్ కు చెందిన ర్యాఖల శ్రీనివాసులు,గజ్జి సావిత్రి,తిమ్మాజీపేట మండల్ కు చెందిన పొలం ఆంజనేయులు,రాగి నాగేశ్వరమ్మ,నవాబ్ పేట్ మండల కు చెందిన వీరన్న మల్కాపురం,మరికల్ మండల్ కు చెందిన కుమ్మరి గోవిందు,కొత్తకోట మండలకు చెందిన దేశోల చిన్నన్న, పెబ్బేర్ కు చెందిన గంధం మమత వారు గత కొంతకాలం క్రితం అనారోగ్య కారణంతో వైద్యం పూర్తి చేయించుకున్న సందర్భంలో ఆర్థిక సహాయార్థం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సంప్రదించగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా అందింపచేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..
ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ కౌన్సిలర్ లు మాధురి నందకిషోర్,ఈశ్వర్ రాజు,కానుగు అనంతయ్య,చెట్ల పావని నరసింహ,పిల్లి శరద శేఖర్,మానస యాదగిరి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నడికూడ రఘునాథ్ యాదవ్,మాజీ జడ్పి టిసి తనయుడు రామక్రిష్ణ,నాయకులు నక్కల వెంకటేష్,మహదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,అప్పరెడ్డి గూడ మాజీ సర్పంచ్ జెకె నర్సిములు,హాజీ పల్లి మాజీ సర్పంచ్ మచెందర్,జంగిలి కుమార్,మల్లాపూర్ మధు సుదన్ రావు,కట్న శేఖర్,క్రిష్ణ గౌడ్,మహమూద్,
దివిటి నర్సిములు,చందు యాదవ్,అంజయనేయులు యాదవ్,జంగరాజు,మల్లేష్ శ్రీశైలం,యన్ సురేందర్,శ్రీధర్ గౌడ్,దయానంద్,బిక్షపతి, రవి,సిద్దయ్య, లోకేష్,మల్లేష్,నరేష్,సురేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సబియా సుల్తానా

**సబియా సుల్తానాకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన కేశంపేట మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**దివంగత న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి అంటే షాద్ నగర్ న్యాయవాద బార్ అసోసియేషన్ సభ్యులకు ఒక ప్రత్యేకమైన అభిమానం,గౌరవం ఉండేది.ఆయన మహిళా న్యాయవాదుల పట్ల చాలా హుందాగా గౌరవంగా ప్రవర్తించే వారిని మహిళా న్యాయవాదులు అంటూ ఉంటారు. జూనియర్ న్యాయవాదులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అలాగే ప్రోత్సాహం అందించేవారు తాండ్ర వీరేందర్ రెడ్డి.తండ్రికి తగ్గట్టుగానే కుమారుడు శ్రవణ్ రెడ్డి కోడలు విశాల రెడ్డి ఫోక్సొ ఫాస్ట్ ట్రాక్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన మహిళ న్యాయవాది సబియా సుల్తానాను ప్రత్యేకంగా కలుసుకొని శాలువాతో సన్మానించి సత్కరించి,గుర్తుగా ఒక పూల మొక్కను అందించారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానా మాట్లాడుతూ, దివంగత సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి అంటే తనకు ఒక ప్రత్యేకమైన అభిమానమని,న్యాయ రంగంలో నిష్ణాతులైన వీరేందర్ రెడ్డి ఎప్పుడూ మంచి మంచి సలహాలు ఇచ్చే వారిని,ఒక పెద్ద మనిషిగా హుందాతనంగా వ్యవహరిస్తూ అందరి పట్ల గౌరవంగా ఉండే వారిని,తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డిలు తనను సన్మానించడం పట్ల నిజంగా దివంగత న్యాయవాది వీరేందర్ రెడ్డి సన్మానించినట్టు ఉందని సంతోషపడ్డారు.
ఈ అద్భుత క్షణాలు జీవితంలో మరువలేనివని తనను సన్మానించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాల ధ్వంసం..

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన రోడ్ల ప్రారంభోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.ఈ ఘటనపై కొందుర్గు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.గంగన్నగూడ గ్రామం నుంచి ఎదిర వరకు వేసిన బీటీ రోడ్డు ప్రారంభోత్సవ సందర్భంగా అప్పటి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధుల పేర్లతో శిలాఫలకం ఏర్పాటు చేశారు.అలాగే, కొందుర్గు నుండి తంగేళ్లపల్లి వరకు,అలాగే చెరుకుపల్లి, విశ్వనాథపూర్,తంగళ్ళపల్లి గ్రామాలకు సంబంధించిన రోడ్ల శిలాఫలకాలను కూడా ధ్వంసం చేశారు.రోడ్లకు సంబంధించిన సూచిక బోర్డులను కూడా తొలగించారు.ఈ విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ నాయకులు వెంటనే గంగన్నగూడ గ్రామానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం కొందుర్గు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే వాటిని తిరిగి పునరుద్ధరించాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.?పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ కుమారుడు ఎదిర రామకృష్ణ,ఎదిర మాజీ ఎంపీటీసీ సత్య ప్రమోదరావు,టి.గోపాల్ రెడ్డి,కుమ్మరి బాలరాజ్,యాదిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, అటవీ భూముల కేటాయింపు, కోర్టు కేసులు పరిష్కార ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చెయ్యాలి

**-రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు**



**భూపాలపల్లి/సెప్టెంబర్22 (జర్నలిస్ట్ వార్త):**జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, అటవీ భూముల కేటాయింపు, కోర్టు కేసులు పరిష్కార ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చెయ్యాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జరిచేసినట్లు తెలిపారు. సోమవారం డా. బి.ఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సిఎస్ రామకృష్ణా రావు, ఆర్ అండ్ బి కార్యదర్శి వికాస్ రాజ్ లతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పనులు వేగవంతం చేయుటపై ముఖ్యమంత్రి పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు.భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం చేశారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 130 హెక్టార్లలో భూమి అవసరం ఉందని, దానిలో 117.97 సేకరణ పూర్తి అయిందని, పెండింగ్ ఉన్న 12.3 హెక్టార్లు భూ సమస్య ఉందని, ఇందులో 7.79 హెక్టార్ల భూమి కోర్టు కేసుల్లో ఉందని, మిగిలిన 6.02 హెక్టార్ల భూమికి టైటిల్ సమస్యలు ఉన్నందున, నిధులు డిపాజిట్ చేసి భూ సేకరణ పూర్తి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి డిఈ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలికి తీస్తాము..

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే..**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ మున్సిపల్ స్టేడియంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ స్పెక్ట్రా గ్రూప్ కు చెందిన జగన్ మోహన్ ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో పలు గ్రామీన ప్రాంతాల నుండి 48 టీమ్ లు పాల్గొంటున్నాయి.ఈ క్రికెట్ టోర్నమెంట్ లో 15 రోజులపాటు మ్యాచ్ లు ఆడానున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ క్రికెట్ స్టేడియం అభివృద్ధికి రెండు కోట్ల 70 లక్షలను ప్రభుత్వం కేటాయించిందన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలను అలవాటు చేసుకోవాలన్నారు. క్రీడలతో శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉత్సాహం కలుగుతుందన్నారు.టోర్నమెంట్ల ద్వారా గ్రామీణ స్థాయిలోని క్రీడాకారులను వెలికి తీస్తామన్నారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు.ఉత్తమ ప్రతిభ కనభరచిన క్రీడాకారులకు హెచ్ సి ఏ ఆధ్వర్యంలో అర్హత పరీక్షలను ఏర్పాటు చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారుల అభ్యున్నతికి తన వంతు సహకారం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,షాద్ నగర్ క్రికెట్ అసోసియేషన్ చీఫ్ పట్రాన్ ఎండి. కబీర్ అహ్మద్,అధ్యక్షుడు రవితేజ (చిన్న ),మేనేజ్మెంట్ మున్నా, మతిన్,టిప్పు,శివ, మహామూద్,ఆయస్,గోపాల్ రెడ్డి, లక్ష్మణ్,కేశవ్,షరీఫ్,జోహెబ్,మధు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సేన జిల్లేడు చౌదర్ గూడా మహిళ మండలాధ్యక్షురాలు ప్యాటా జయ శ్రీకాంత్ కు రంగారెడ్డి జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి

**బీసీ సేన జాతీయ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపిన ప్యాట జయ శ్రీకాంత్**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**జాతీయ బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్కకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం రోజు జిల్లేడు చౌదరిగుడా మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ కు రంగారెడ్డి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అని బిసి సేన కుటుంబ సభ్యులంతా హర్షం వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్యాటా జయ శ్రీకాంత్ మాట్లాడుతూ,తనపై పెద్దలు నమ్మకం ఉంచి ఈ పదోన్నతి కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక పైన కూడా తన వంతు బాధ్యతగా బిసి సేనా అభివృద్ధికి తోడు పడతానని తెలుపుటకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.ఈ సందర్భంగా జయ శ్రీకాంత్ మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం కల్పించిన జాతీయ బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్కకృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు తోపాటు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో నవరాత్రులలో మొదటి బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారములో అమ్మవారి దర్శనము



**ప్రజావినికిడి,(కర్మన్ ఘాట్):**
ప్రసిద్ధి చెందిన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో వేంచేసి యున్న శ్రీ దుర్గా మాత అలాగే శ్రీ సరస్వతి మాత ఆలయములలో నవరాత్రులలో మొదటి రోజైన సోమవారం ఉదయమే అమ్మవార్లకు అభిషేకము అనంతరము ప్రత్యేక అలంకరణలో భక్తులకు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారములో దర్శనమిచ్చారు.వేద పండితుల ద్వారా సామూహిక చండీ హెూమము నిర్వహించగా ఇట్టి పూజలలో అలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి యన్.లావణ్య, పాలక మండలి చైర్మన్ శ్రీ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు కొండ్ర సంతోష్ కుమార్, తోకటి కిరణ్ కుమార్, దిండు ప్రవీణ్ గౌడ్, ఎనుముల రవీందర్ రెడ్డి,భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్ల దర్శనము చేసుకోవడం జరిగినది.రెండవ రోజున శ్రీ గాయత్రి దేవి అలంకారములో దర్శనమివ్వనున్నారు.

# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి సందడి

**అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు**



విజయవాడ, **సెప్టెంబర్ 22ప్రజావినికిడి:**
ఈ ఏడాది దుర్గమ్మ దర్శనానికి సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేసినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం దసరా ఉత్సవాల తొలిరోజు కావడంతో విజయవాడ నగరంలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఏపి మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు, తదితరులు దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అనిత మీడియాతో మాట్లాడుతూ ... తెలుగు ప్రజలందరికీ ఆమె దసరా ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అంగరంగ వైభవంగా అమ్మవారి దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. జనాల కోసం తగిన ఏర్పాట్లు- చేశామని, మొత్తం 36 విభాగాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు- చేశారని, 4,500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు- చేసినట్లు- వివరించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఇచ్చిన హామీని నెరవేర్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**వెల్జర్ల పాఠశాలకు నీటి ఏర్పాటుకు బోర్ ప్రారంభం**

**పాఠశాలకు సరిపడిన నీరు లభ్యం**

**సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు ఉపాధ్యాయులు,విద్యార్థులు..**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని ఫరక్ నగర్ మండలం వెల్జెర్ల గ్రామ పర్యటన సందర్భంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మరియు పాఠశాల యాజమాన్యం పాఠశాలలో నీటి సమస్య ఉన్నదని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాఠశాలను సందర్శించి వీలైనంత త్వరగా మంచి నీటి ఏర్పాటుకు పాఠశాలలో బోరు వేయిస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ ప్రకారం ఈరోజు గ్రామస్తులు ఉపాధ్యాయులు,విద్యార్థులు సమక్షంలో బోరు ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాలకు సరిపడిన నీళ్లు రావడంతో గ్రామస్తులు ఉపాధ్యాయులు,విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థుల మౌలిక వసతుల ఏర్పాటు పట్ల మరియు సమస్యలపై ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చూపించే చొరవ గొప్పదని వారు రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెల్జర్ల మాజీ ఎంపిటిసి అశోక్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ అనిమి శివరాజ్ గౌడ్,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు పాట్లవత్ సంతోష్ నాయక్ దొడ్డల శేఖర్ కావాలి లక్ష్మయ్య,శివ,(జెట్లీ)అనిమి మహేష్,మంగలి సురేష్,దొడ్డి అభిషేక్,కావాలి వెంకటేష్,యుగేందర్, స్కూల్ హెడ్మాస్టర్ ఇమానియల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ గూడలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**ప్రజావినికిడి,(అమీన్పూర్):**
అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సిద్దార్థ ఎంక్లేవ్ కాలనీలో మాజీ ఎంపీపీ దేవానందం 5 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు.పటేల్ గూడ గ్రామ పరిధిలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.అభివృద్ధికి ప్రతీకగా పటేల్ గూడను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.హాజరైన మాజీ ఎంపీపీ దేవానందం,మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ నితీశా శ్రీకాంత్,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు

**ఎమ్మెల్యే జిఎంఆర్ జిహెచ్ఎంసి అధికారులతో సమీక్షసమావేశం**

**ప్రజావినికిడి,(పటాన్చెరు):**



తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి పరిధిలోని చెరువుల వద్ద పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈనెల 29న సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకీ చెరువు,తిమ్మక్క చెరువు, రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం, తదితర చెరువుల కట్టలపై పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బతుకమ్మ ఘాట్లను సిద్ధం చేయడంతో పాటు విద్యుత్ లైట్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులో బతుకమ్మలను విడిచే సమయంలో పూర్తిస్థాయిలో సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్,డిఈ కృష్ణ వేణి,ఏఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ స్కూల్ లో శ్లోకాద గ్లోబల్ స్కూల్లో అంజన బెల్టులను అందజేత




**ప్రజావినికిడి,(నాగోల్): సెప్టెంబర్ 22,**



యోధ గోజ్జోరియో స్పోర్ట్స్ కరాటడు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శ్లోక ది గ్లోబల్ స్కూల్ నాగోల్ లో కరాటే విద్యార్థులకు బెల్ట్ ఎగ్జామ్ నిర్వహించబడింది ఇందులో భాగంగా సుమారు 100 మందిపిల్లలు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విష్ చేసిన శ్లోక స్కూల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అంజన శ్రీ పిల్లలకు బెల్టులను అందజేశారు.ఇందులో భాగంగా అతను పిల్లలు చదువులతో పాటు ఇలాంటి క్రీడా స్ఫూర్తిగా అందరిలో ఉండాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జి. విట్టల్ గ్రాండ్ మాస్టర్ మాస్టర్స్ పీఎం రాము టి శ్రీనివాస్,వి. రాజశేఖర్,బి.రాము,ఏ. సతీష్,కె.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన భాదితులను పరామర్శించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..

**బాధితులకు ఎమ్మెల్యే.. ఆర్థిక సహాయం..**







ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
నిన్న పడిన భారీ వర్షాలకు గాను హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారకాలనీ పూర్తిగా నీట మునగడం జరిగింది.దానిలో భాగంగా సోమవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఉదయం నుంచి అన్ని విభాగాల అధికారులను సమన్వయ పరచుకుంటూ బాధితులకు తక్షణసాయం క్రింద 20,000 రూపాయలు ఇవ్వాలని అలాగే వారికి భోజన సౌకర్యం కల్పించాలని తెలిపారు.అలాగే మీద ఉన్న ఇంజాపూర్ నుండి వచ్చే వరదనీటి ప్రవాహం వల్లే ఇట్టి బంజారబస్తీ మునిగిపోయింది అని అన్నారు.నూతన ట్రంక్ లైన్ అతి త్వరలోనే ప్రారంభం కావడం జరుగుతుంది అని అట్టి పనులు సకాలంలో పూర్తి అయితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,గుడాల మల్లేష్,భాస్కర్ సాగర్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ లోని శ్లోకాది గ్లోబల్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు

**శ్రీమతి అంజన శ్రీ వైస్ ప్రిన్సిపాల్**




**ప్రజావినికిడి,(నాగోల్): సెప్టెంబర్ 22,**




నాగోల్ లోని శ్లోకాది గ్లోబల్ స్కూల్లో బతుకమ్మ వేడుకలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు చైర్మన్ పి. జైపాల్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ అలాగే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి అంజన శ్రీ వైస్ ప్రిన్సిపల్ జయతో పాటు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. రంగురంగుల పూలతో విద్యార్థులు అందంగా అలంకరించిన బతుకమ్మలను ప్రదర్శించగా సాంప్రదాయ పాటలు నృత్యాలు నిర్వహించారు. పండుగ వాతావరణం లో విద్యార్థులు ఆనందంగా పాల్గొని తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించారు.ఈ సందర్భంగా చైర్మన్ పి.జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సంస్కృతి అవగాహన పెంపొందించడం ముఖ్యమని అలాంటి ఉత్సవాలు వారసత్వాన్ని కాపాడేందుకు ఉపయోగపడుతుంది అని అన్నారు. ప్రిన్సిపాల్ అంజన శ్రీ అలాగే వైస్ ప్రిన్సిపల్ జయ మాట్లాడుతూ, విద్యార్థులు చురుకుగా పాల్గొనడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు.

# త్వరలో మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయం ప్రారంభం..!

**వర్కింగ్ జర్నలిస్టుతో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని అతిపెద్ద ప్రెస్ క్లబ్ గా అవతరించిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్..**

**జర్నలిస్ట్ పిల్లలకు గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50% ఫీజు రాయితీ అందుబాటులో ఉన్నా ఉచిత విద్య అందించాలని డిమాండ్..**

**జర్నలిస్టుల పేరుతో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ దృష్టి కి తీసుకురండి..**

**వర్కింగ్ జర్నలిస్టులకు అండగా మధిర మెయిన్ ప్రెస్ క్లబ్... మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ సభ్యులకి ఇప్పటికే 10 లక్షలు బీమా ఎన్నార్ై సహాయంతో ఏర్పాటు..**

**వర్కింగ్ జర్నలిస్టులు నిజాయితీతో ధైర్యంగా ప్రజా సమస్యలపై పోరాటం చేయండి..**

**విలువలతో కూడిన జర్నలిజంమే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ అడుగులు..**



**ప్రజావినికిడి,(మధిర):**
మధిర కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి ప్రెస్ క్లబ్ కార్యాలయం లేకపోవడం,ప్రెస్ క్లబ్ ఏర్పాటు నిబంధనల ప్రకారం జరగకపోవడం లాంటి వాటికి చెక్ పెడుతూ మధిరలో 2025 లో మొట్టమొదటిసారి వర్కింగ్ జర్నలిస్టులు అందరం కలిసి మధిరలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ ప్రెస్ క్లబ్ అతి కొద్ది రోజుల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని మెయిన్ మధిర ప్రెస్ క్లబ్ గా ఏర్పాటు జరుగుతుందని మెయిన్ మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి అరుణ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక సితార రెస్టారెంట్ హోటల్లో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి అరుణ్ మాట్లాడుతూ,మధిర కేంద్రంగా నూతన వరవడితో విలువలతో కూడిన జర్నలిజాన్ని అందించాలని లక్ష్యంతో వర్కింగ్ జర్నలిస్టులు “మధిర ప్రెస్ క్లబ్” గా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని కార్యాలయం ప్రారంభం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు.గత కొన్నేళ్లుగా మధిరలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు 50% ఫీజు రాయితీ కల్పిస్తున్నప్పటికీ జర్నలిస్టుల పిల్లలకి ఉచితంగా విద్య అందించాలని ప్రైవేట్ విద్యా సంస్థలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిధంగా ప్రైవేట్ వైద్యశాలల్లో ఇప్పటికే ఓపి ఫ్రీగా కొందరు అందిస్తున్నప్పటికీ ఓపీ అందించి వైద్యం ఖర్చులు కూడా జర్నలిస్టు కుటుంబాలకు రాయితీ కల్పించాలని ఇప్పటికే కొందరు డాక్టర్లతో మాట్లాడటం జరిగిందని పేర్కొన్నారు. ప్రధానంగా మధిర కేంద్రంగా కొంతమంది జర్నలిస్టుల ముసుగులో అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారని వారి వల్ల వ్యాపారులకు గాని ఉద్యోగులకు గాని, ప్రజలకు గాని ఇబ్బందికరంగా ఉంటే మెయిన్ మధిర ప్రెస్ క్లబ్ దృష్టికి తీసుకొస్తే అట్టి వారిపై వాస్తవ కథనాలు ప్రశ్నించడం జరుగుతుందని పేర్కొన్నారు.గడిచిన కొంతకాలంగా అధికారులను వ్యాపారులను భయపెట్టి కొంతమంది జర్నలిస్టుల ముసుగులో స్వప్రయోజనాలకు వాడుకోవటం జరిగిందని ఇకనుంచి అలాంటివి జరగకుండా ఉండేందుకు మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ ముందుకు పోతుందని ఎవరైనా జర్నలిస్టుల ముసుగులో అక్రమాలకు పాల్పడే వారికి భయపడాల్సిన అవసరం లేదని నిజాన్ని నిర్భయంగా మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ వర్కింగ్ జర్నలిస్టుల దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. మధిర కేంద్రంగా విలువలతో కూడిన జర్నలిజాన్ని నెలకొల్పేందుకు నూతనంగా వచ్చిన జర్నలిస్టులు పాటుపడాలని సూచించారు.వర్కింగ్ జర్నలిస్టులపై ఎవరైనా అకారణంగా సందర్భం లేకుండా దుర్భసలాడిన దాడి చేసిన అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేలా ప్రెస్ క్లబ్ ముందుంటుందని జర్నలిస్టులకు అభయమిచ్చారు. నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు తేదీలను త్వరలో ప్రకటించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మెయిన్ ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు ఉప కోశాధికారి శ్రీధర్ ప్రచార కార్యదర్శి అర్జున్,ఉపాధ్యక్షులు వంగూరు గోపి,లిక్కి రవీందర్,సహాయ కార్యదర్శులు చల్లా నరసింహారెడ్డి,బాణాల రామకృష్ణ,సుధీర్, వాసు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, చారుగొండ్ల నరసింహమూర్తి, బాణాల శంకరాచారి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ పటేల్ నగర్ శివాలయం వెనుక వీధిలో మంచినీటి పైప్లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్..

**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**



అంబర్ పేట్ డివిజన్ న్యూ పటేల్ నగర్ శివాలయం వెనుక వీధిలో మంచినీటి పైప్లైన్ పనులను పరిశీలించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, శివాలయం వెనుక బస్తీలలో గత కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉండడంతో ఇటీవల నూతన మంచినీటి పైప్లైన్ పనులను ప్రారంభించడం జరిగిందని,సోమవారం రోజు ఆ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని,దసరా పండుగ సందర్భంగా తొవ్విన రోడ్డుపైన కూడా ప్యాచ్ వర్క్ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిమ్మి,నజయ్ ముదిరాజ్, తిరుపతి,సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.



# భక్తులందరికీ నమస్కారం

మన కొత్తపేట శ్రీ భవాని మాత ఆలయంలో ప్రతి రోజు ఉదయం 10:30 నిమిషాలకు మరియు రాత్రి 9:00 గంటలకు ధూప్ హారతి (పంచ హారతి) ఉంటుంది కావున భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపాకటాక్షలకు పాత్రులుకాగలరు

- ఇట్లు
**కొత్తపేట శ్రీ భవాని మాత ఆలయ కమిటీ**

# తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు..

## మహిళా నాయకులు, మహిళలతో కలిసి బతుకమ్మ పేర్చి, బతుకమ్మ ఆడిన అధ్యక్షురాలు కవిత..






**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే పండుగ బతుకమ్మప్రపంచంలో ఎక్కడ లేనటువంటి పండుగ మనకుంది.ఇలాంటి పండుగ రోజు ఆడబిడ్డలను ప్రభుత్వం గుర్తించాలి.ఈ ప్రభుత్వం ఆడబిడ్డలకు ఒకటి కాదు,రెండు చీరలిస్తామని గతంలో చెప్పింది.
కానీ మొత్తానికి ఎగ్గొట్టిన ఘనత సాధించింది
ఆడబిడ్డలను గౌరవించటమంటే కేవలం బతుకమ్మ శుభాకాంక్షలు చెప్పటం కాదుఆడబిడ్డలకు మాట ఇచ్చినట్లు నెలకు రూ. 2500 లతో పాటు,18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలందరికీ స్కూటీలు ఇవ్వాలి..
ముఖ్యంగా బతుకమ్మ పండుగకు ఇవ్వాల్సిన చీర బతుకమ్మ చీర పేరుతోనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం..మహిళలకు ఇచ్చే చీరలకు బతుకమ్మ చీరలు లేదంటే తెలంగాణ ఆడబిడ్డల చీర అని పేరు పెట్టాలిఇందిరమ్మ చీర అని పేరు పెడితే మాత్రం ఊరుకునేది లేదుఎన్ని ఇబ్బందులున్నా సరే వందల ఏళ్లుగా ఆడబిడ్డలు ఈ పండుగను నిలుపుకుంటూ వచ్చారు.గాజులరామారంలో హైడ్రా ఇళ్లను కూల్చేసిన సందర్భంగా నిరసనగా ఆడబిడ్డలు అక్కడే బతుకమ్మ ఆడారు.ఎంత కష్టమైనా, సంతోషమైనా సరే ఈ పండుగను నిలబెట్టుకోవాలని ఆడబిడ్డలను కోరుతున్నాజాగృతి తరఫున ఇప్పటికే 110 బతుకమ్మ పాటలను విడుదల చేశాం..బతుకమ్మ పండుగను నిలబెట్టేందుకు జాగృతి తరఫున నిరంతర ప్రయత్నం కొనసాగుతూనే ఉంటుంది

### బతుకమ్మ పాట ఆవిష్కరణ

బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ జాగృతి రూపొందించిన “బతుకమ్మ పాట 2025”ను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం సాయంత్రం ఆవిష్కరించారు.
మాట్ల తిరుపతి రచించిన పాట మంగ్లీ పాడగా ఎస్ కే మదీన్ సంగీతం అందించారు.
పాట ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్ల తిరుపతి,నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.



# నేడు మేడారం కు సిఎం

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క



ములుగు, **సెప్టెంబర్ 22ప్రజావినికిడి:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మేడారం సందర్శించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షబరిష్ లతో కలిసి దర్శించుకున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో పర్యాటక పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ- చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ డిఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఇఒ వీరస్వామి, ఎ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సిఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు- చేస్తున్నారు. మేడారం మహాజాతరకు సంబంధించిన పనులకు శంకుస్థాపన, గద్దెల మార్పుపై ఫైనల్ డిజైన్ విడుదల వంటి కీలక కార్యక్రమాలు ఈ సందర్శనలో భాగంగా ఉన్నాయి. మంత్రి సీతక్క ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా చూడాలని, ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేలా భద్రత, రవాణా, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకోనున్నారు. ఆయన తొలుత సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకుని, ఆ తర్వాత మేడారం మహాజాతరకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో, గద్దెల మార్పుకు సంబంధించిన ఫైనల్ డిజైన్ను కూడా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం మేడారం జాతరకు కొత్త ఒరవడిని అందించనుంది. మేడారం జాతర తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. సీఎం పర్యటన ఈ ప్రాంతంలో అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ సంరక్షణకు ఊతమిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలు రాష్ట్రంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్శన రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మేడారం జాతర భక్తులకు కీలకంగా మారనుంది.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు మరో ముగ్గురు సభ్యులు

హైదరాబాద్, , **సెప్టెంబర్ 22ప్రజావినికిడి:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కొత్తగా మరో ముగ్గురు సభ్యులు నియమితులయ్యారు. సి.చంద్రకాంత్ రెడ్డి, ఐపీఎస్ అధికారి విశ్వప్రసాద్, ప్రొఫెసర్ ఎల్.బి లక్ష్మీకాంత్ రాథోడ్‌లను టీజీపీఎస్సీ నూతన సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరి నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపినట్లు- సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముగ్గురు సభ్యులు ఆరేళ్ల పాటు- ఈ పదవిలో కొనసాగుతారని తెలిపారు.




# బంగారం ధరలు మరింత ప్రియం

## వరుసగా పెరుగుతున్న ధరలతో బెంబేలు



న్యూఢిల్లీ,, **సెప్టెంబర్ 22ప్రజావినికిడి:** బంగారు ధరలు మాత్రం పైపైకి వెళ్లిపోతున్నాయి. ధరలు తగ్గితే కొందామనుకుంటున్న గోల్డ్ ప్రియులకు రోజురోజుకు ధరలు షాకిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ధరలు దూసుకుపోతున్నాయి. దీంతో పసిడి ప్రియులకు బంగారం కొనడం కలగానే మారిపోయేలా ఉంది. సోమవారం తులం గోల్డ్ ధరపై రూ.430 పెరిగింది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరిగింది. దీంతో బంగారం ప్రియులు వామ్మో.. అంటూ గుండె మీద చేయి వేసుకుంటున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.430 పెరగడంతో రూ.1, 12, 580 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.400 పెరగడంతో రూ.1, 03, 200 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.330 పెరగడంతో రూ.84,440 దగ్గర అమ్ముడవుతుంది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరగడంతో రికార్డ్ స్థాయిలో రూ. 1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక చెన్నైలో రూ. 1,48,000 అమ్ముడవుతుండగా.. ముంబై, ఢిల్లీ, బెంగళూరులో మాత్రం రూ.1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# కొబ్బరి బోండాల లారీ బోల్తా



సూర్యాపేట, **సెప్టెంబర్ 22ప్రజావినికిడి:**
సూర్యాపేటమండలం రాయన్నగూడ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు కొబ్బరిబోండాల లోడుతో వెళ్తున్న లారీ జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో రోడ్డుపై కొబ్బరిబోండాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. విషయం తెలుసుకున్న స్థానికులు, చుట్టు-పక్కల గ్రామాల ప్రజలు కొబ్బరి బోండాల కోసం ఎగబడ్డారు. బస్తాలు, సంచుల్లో అందినకాడికి ఎత్తుకెళ్లారు. అటు-గా రోడ్డుపై కార్లలో వెళ్తున్న వారు కూడా కొబ్బరికాయలు తీసుకెళ్లారు. దీంతో సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని లారీ డ్రైవర్ వెల్లడించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో లారీని తీసి రోడ్డు క్లియర్ చేశారు.

# నమో ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న సేవా పర్వ్ భాగంగా ఏర్పాటు చేసిన నమో ఫోటో ఎగ్జిబిషన్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ,అంజి రెడ్డి ఎమ్మెల్సీ,గౌతమ్ రావు,వీరేందర్ గౌడ్,కట్టా సుధాకర్ తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలనలో చేపట్టిన సేవా కార్యక్రమాలు,సంస్కరణలు, అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన ఫోటోలు,విశేషాలు ఈ ఎగ్జిబిషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల నిరంతర సేవా పర్వ్, అభివృద్ధి పర్వ్ ప్రజలకు చేరువయ్యేలా ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు.

# హైడ్రా కూల్చివేతల బాధితులకు పరామర్శ..

## మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం గాలిపోచమ్మ బస్తీని సందర్శించిన జాగృతి అధ్యక్షురాలు,మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత.హైడ్రా కూల్చివేతల బాధితులకు పరామర్శ..ప్రభుత్వం తీరుపై ఆగ్రహం..

# తెలంగాణ సాంప్రదాయ బతుకమ్మ పండుగ

**సత్తుపల్లి, సెప్టెంబర్ 22ప్రజావినికిడి:**
తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో రోజువారీ పేర్లు: ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానే బియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ, మరియు చివరి రోజున దుర్గాష్టమి, లేదా బతుకమ్మల ఉయ్యాలబొమ్మ. ఈ పేర్లు ఆ రోజు అందించే నైవేద్యం, బతుకమ్మ రూపం, మరియు ప్రకృతిలో వచ్చే మార్పులను బట్టి ఏర్పడతాయి.
**తొమ్మిది రోజుల బతుకమ్మ పేర్లు:**ఎంగిలిపూల బతుకమ్మ: మొదటి రోజు, పూలను సేకరించి, వాటిని వాడిపోకుండా నీటిలో తడిపి ఉంచుతారు.అటుకుల బతుకమ్మ: రెండవ రోజు, ఈ బతుకమ్మకు నైవేద్యంగా అటుకులు సమర్పిస్తారు.ముద్దపప్పు బతుకమ్మ సోమవారం ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు.నానే బియ్యం బతుకమ్మ: నానబెట్టిన బియ్యం, పాలు, బెల్లంతో నైవేద్యం చేస్తారు.
అట్ల బతుకమ్మ: ఈ రోజు అట్లను నైవేద్యంగా సమర్పించడం ఒక విశిష్ట ఆచారం.అలిగిన బతుకమ్మ: ఈ రోజు బతుకమ్మతో దేవుడికి అలిగినట్టు నటిస్తారు. ఇది ఒక భక్తి ప్రదర్శన.వేపకాయల బతుకమ్మ: పండుగ మధ్యలో, వేపకాయలను పూలతో కలిపి బతుకమ్మను అలంకరిస్తారు.వెన్నముద్దల బతుకమ్మ: ఈ రోజు వెన్నతో తయారు చేసిన నైవేద్యాలను సమర్పిస్తారు.బతుకమ్మల ఉయ్యాలబొమ్మ: చివరి రోజు, దుర్గాష్టమి లేదా బతుకమ్మలను ఉయ్యాలలో వేసి ఆటపట్టిస్తారు. బతుకమ్మ పండుగకు తొమ్మిది రోజులు ప్రత్యేకంగా పేర్లు ఉండడం వెనుక ప్రకృతి, ఆచారం, జీవన సాంప్రదాయం, ఆరోగ్యం వంటి విశిష్టార్థాలు ఉన్నాయి.

# తెలంగాణ పూల జాతర !

తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకులు ప్రారంభం అయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులన్నీ నిండి కళకళలాడుతున్నాయి. పచ్చటి పంటపొలాలతో అలరారుతున్నాయి. అలాగే తంగేడు, గునుగు, గడ్డిపూలు వివరివిగా దొరకవడంతో బతుకమ్మ సంబరాలు ఊరూవాడా ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ప్రోత్సాహరకం ఇస్తోంది. 9 రోజుల పాటు ఇక తెలంగాణ పల్లెల్లో సందడి కానరానుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని వేనోళ్ళ చాటి చెప్పే పండుగ 'బతుకమ్మ'. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులనే పూజించే సంస్కృతి ఒక తెలంగాణలోనే కనబడుతుంది. ముఖ్యం గా స్త్రీలకు అత్యంత ఇష్టమైన పండుగ గా ప్రసిద్ధికెక్కింది. తెలంగాణ అస్తిత్వాన్ని చాటిచెప్పే పండుగ మాత్రమే కాదు, స్త్రీల ఔన్నత్యాన్ని ప్రపంచానికి జోరుగా చాటి చెప్పే పండుగ. ఆడపడుచు లందరికీ అత్యంత విశిష్టమైన పండుగ ఇది. బతుకమ్మ పండుగ పూల జాతరను తలపిస్తుంది. ఈ పండుగ ప్రతి ఏటా సెప్టెంబర్ /అక్టోబర్ నెలల్లో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి మొదలవుతుంది. దీనిని 9 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ బతుకమ్మను గౌరీ పండుగ అని కూడా అంటారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై, సద్దుల బతుకమ్మ వరకు రోజుకో తీరుగా ఆడి పాడే పండుగ. ఆ అనంతరమే దసరా పండుగ వైభవంగా జరుపుకుంటారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమై, దుర్గాష్టమితో ముగింపు అవుతుంది. బతుకమ్మ పండుగ వస్తుంది అంటే ఆడబిడ్డల హృదయాలు ఉప్పొంగుతాయి. అన్నా చెల్లెల అనుబంధాలు, తల్లి బిడ్డల ప్రేమానుబంధాలు వెల్లివిరుస్తాయి. ఈ పూల పండుగ కోసం ఎదురు చూస్తూ.. అత్తగారింట్లో ఉన్న ఆడపిల్లలు మెట్టినిల్లు నుండి పుట్టినిల్లుకు అంటే సొంత ఊర్లకి రావడం అనవాయితీగా, సాంప్రదాయ బద్ధంగా మనం చూస్తూ ఉంటాము. బతుకమ్మకు సంబంధించి ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన కథలు మనకు దొరుకుతాయి. తెలంగాణ నేల పై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపు కుంటున్నారు. ఈ పండుగ సంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో చారిత్రక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఒకప్పుడు నవాబులు, భూస్వాములు, పెత్తందార్లతనంతో, బూర్జువా విధానాలతో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి ఆకృత్యాలకు నలిగిపోయిన వారు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలుచుకుని తోటి మహిళలు పూజించే వారు. అట్లా వారి ప్రతీకగా పూలను పేర్చి బతుకమ్మ బతుకమ్మ.అంటూ జీవిస్తూ ఉండాలని పాడేవారు. ఇట్లా మొదలైందని కొందరంటారు. అయితే చారిత్రక కథనం పరిశీలిస్తే, చోళ రాజుల కాలంలో వేములవాడ నుండి శివలింగాన్ని పార్వతి నుండి వేరు చేసి తంజావూరు (తమిళనాడు)కు తరలించడం జరిగిందని, దానితో తెలంగాణ ప్రజల మనసు కలచివేసిందని, బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగాన్ని వేరు చేసినందుకుగాను తమ దుఃఖాన్ని ఆనాటి చోళ రాజులకు తెలియజేస్తూ మేరు పర్వతములా పూలను పేర్చి బతుకమ్మను ఆడటం జరిగిందని, అట్లా ఆడపడుచులు అందరూ తమ భావనలను పాటల రూపంలో ఆడిపాడుతూ బతుకమ్మను కొలుస్తూ ఉండేవారని, 'బృహదమ్మ' పేరే చివరకు బతుకమ్మగా ఆవిర్భవిం చిందని, సుమారు వెయ్యి సంవత్సరాల నుండి ఈ బతుకమ్మ పండుగ చేసుకోవడం సాంప్రదాయబద్ధంగా వస్తూ ఉందని అనేక చారిత్రక ఆధారాలు తెలియజేస్తున్నాయి. ఈ సందర్భంగా గౌరమ్మను పసుపుతో తయారు చేసి, పూలతో బతుకమ్మను పేర్చి, చివరకు., మధ్యలో గౌరమ్మను పెట్టడం జరుగుతుంది. శివుడులేని పార్వతి గురించి పాటలాగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటారని ప్రతీతి. ఇంకొక పౌరాణిక కథ కూడా ప్రచారంలో కలదు. ఆనాటి చోళరాజు ధర్మాంగదునికి సంతానం ఉండదు. అనేక నోములు, వ్రతాలు చేసిన తర్వాత ఆయన భార్యకు నూరుగురు పుత్రులు పుడతారు. అయితే, కాలం కలిసి రాక వారంతా యుద్ధాలలో ప్రాణాలు కోల్పోతారు. ఆ రాజదంపతులు తీరని దుఃఖంతో లక్ష్మి దేవిని ఆరాధిస్తారు. ఆ దేవతనే తమ కడుపున పుట్టమని వేడుకుంటారు. అందుకు కరుణించిన లక్ష్మీదేవి వారికి కుమార్తెగా పుడుతుంది. మునులంతా వచ్చి ఆమెను. 'నిండు నూరేళు బతుకమ్మా' అని దీవిస్తారు. అలా లక్ష్మీదేవే 'బతుకమ్మ' గా పిలువబడుతుందని చెబుతారు. ఇలా ఉండగా, మహావిష్ణువు మరో చోట చక్రాంకుడనే రాజుగా జన్మిస్తాడు. అతనే లక్ష్మి స్వరూపులైన బతుకమ్మను పెళ్లి చేసుకుంటాడు. నాటి నుండి దేశ ప్రజలంతా లక్ష్మీదేవి అవతారంగా బతుకమ్మను పూలతో అలంకరించి పండుగ జరుపుకోవడం వస్తుందని అంటారు. అలాగే బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి మరొక జానపద కథ కూడా ప్రచారంలో ఉంది. ఓ రైతుకు ఏడో సంతానంగా ఆడపిల్ల పుడుతుంది. అంతకు ముందు పుట్టిన ఆరుగురు ఆడపిల్లలు ఏవో కారణాలతో చనిపోతారు. దానితో ఈమెను బతికిన అమ్మగా భావిస్తారు. అమ్మ నాన్నలే కాదు, ఊరువాడ జనులందరు అప్పటి నుంచి 'బతుకమ్మ' అని పిలుస్తారు. ఆమెతోడ ఒక్కడే అన్న. అతనికి చెల్లెలు అంటే పంచప్రాణాలు. బతుకమ్మకు పెళ్లి కాగానే అత్తగారింటికి పంపుతారు. భర్త ఆమెను బాగా చూసుకుంటాడు. అయితే పుట్టింటికి వచ్చిన సమయంలో వదిన, బతుకమ్మపట్ల అన్న చూపించే ప్రేమని ఒకరు భరించలేక పోతారు. అసూయ పడతది. చివరకు బతుకమ్మను చంపడానికే



ప్రయత్నిస్తుంది. అన్న ఊరు వెళ్లిన సమయం చూసుకొని, బతుకమ్మతో వదిన కలిసి చెరువు వద్దకు వెళతారు. అవకాశం కోసం ఎదురు చూసే వదిన, బతుకమ్మను గొంతు పిసికి చంపేస్తుంది. అక్కడే గొయ్యి తీసి పాతి పెడుతుంది. కానీ, అదే రోజు రాత్రి బతుకమ్మ తన అన్నకు కలలో వచ్చి విషయమంతా చెబుతుంది. చెరువు కట్టపై తాను తంగేడు చెట్టుగా పుట్టానని, వెంటనే వచ్చి తీసుకెళ్ళమని ప్రాధేయ పడుతుంది. అన్న వెళ్లి చూడగా అక్కడ తంగేడు చెట్టు బతుకమ్మ రూపంలో దర్శనమిస్తుంది. ఇతర పూలతో కలిపి తంగేడు పూలు జోడించి, బతుకమ్మను పేర్చి నీటిలో నిమజ్జనం చేయమని కోరుతుంది. ఇక అప్పటి నుంచి బతుకమ్మను పూజించే ఆచారం ఏర్పడిందని అనేక మంది విశ్వాసం. ఇట్లా ఇంకా బతుకమ్మ పుట్టుక గురించిన అనేక రకాల కథలు ప్రచారంలో ఉన్నాయి. బతుకమ్మ పండుగ ఎంగిలి పువ్వు బతుకమ్మతో ప్రారంభమవుతు ంది. . బతుకమ్మను పేర్చిన తర్వాత చివరకు మధ్యలో పసుపుతో గౌరమ్మను తయారుచేసి ఆ బతుకమ్మను దేవుని వద్ద పెడతారు. ఆ బతుకమ్మకు పూజలు చేసి. ధూప దీప నైవేద్యాలు సమర్పించి బయటకు తీసే



ముందు ఆ ఇంటి ఆడపడుచు బతుకమ్మను తలమీదగానీ, చేతులతో పట్టుకొని ఇంటి ముందు నిలబడ్డప్పుడు కొబ్బరికాయ కొట్టి, కాళ్లకు నీలారా పోసి డప్పు చప్పుళ్ళతో సమీపంలో ఉన్న దేవాలయం ప్రాంగణంలో గాని, వెడల్పుగా ఉండే చావిడి వద్దకు గాని సమూహంగా వెళ్తారు. అట్లా చేరుకున్న మహిళలు రంగురంగుల బతుకమ్మలను ఒక చోట పెట్టి తిరొక్క పాటలతో బతుకమ్మ చుట్టూ వలయాకారంగా తిరుగుతూ పాటలు పాడుకుంటూ ఆడుతారు. బతుకమ్మ పండుగ రోజుల్లో పాడే పాటల్లో గ్రామీణ జీవనం ఉట్టి పడుతుంది. ప్రజల జీవ భాష దర్శన మిస్తుంది. ఈ పాటలన్నీ తెలంగాణ సంస్కృతిని, విశిష్టతను చాటిచెబుతాయి. అసలు బతుకమ్మ అంటేనే ఓ రంగుల కల. పూల పండుగ. ఆడపడుచుల జానపద పాటలు, కోలాటం పాటలు, ఉయ్యాల పాటలు ఇలా ప్రతి ఒక్కటి సాంస్కృతిక వైభవాన్ని తరతరాలకు తెలియజేస్తాయి. పట్టు పీతాంబరాలు, పట్టుపరికిణీలు ధరించి, ఆడబిడ్డలు అందరూ అంగరంగ వైభవంగా ఎనిమిది రోజుల పాటు ఘనంగా ఆడుతారు. ఇది ఒక మురిపాల పండుగ. తమ కష్టాలను సుఖాలనూ పాటల రూపంలో వ్యక్తం చేయడం వల్ల తమ తమ హృదయాంతరాలలో దాక్కున్న బరువు తగ్గడమే కాకుండా, అమితానందం కలిగే అవకాశాలు మెండుగా కనిపిస్తాయి. గ్రామీసౌందర్యాన్ని, కుటుంబ అనుబంధాన్ని తెలుపుతూ అనేక పాటలు తెలంగాణ ప్రాంత విశిష్టతను, సుఖదుఃఖాలను ఆడబిడ్డల ఆర్తిని వల పోస్తాయి. ప్రతి పాటలో ప్రజల సాంప్రదాయాలకు సంబంధించి ఓ నేపథ్యం కనిపిస్తుంది. అన్నాచెల్లెళ్ల ప్రేమను ఒలకబోస్తూ ఉంది. కుటుంబ సభ్యుల ఆనందాన్ని, ప్రేమలను నడిపిస్తుంది. చిన్ననాటి స్నేహితులంతా బతుకమ్మ మాట ముచ్చట్లతో గడుపుతారు. ఆ తొమ్మిది రోజులు ఊరువాడ లన్నీ పువ్వులతో పులకించి, పాటలతో పలకరించి, ప్రకృతి అంతా ఊర్లకు వచ్చినంత సంబురం కనిపిస్తుంది. ఈ బతుకమ్మ పండుగ వర్షాకాలం చివరలో, శీతాకాలం తొలిరోజుల్లో ప్రతియేటా దర్శన మిస్తుంది.

---

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి



### తొలిరోజు బాలా త్రిపురసుందరిగా అమ్మవారు

### భారీగా తరలివచ్చిన భక్తులు

**విజయవాడ,సెప్టెంబర్22:** వియవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకులు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. కనకదుర్గమ్మ తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్వనమిచ్చారు. సనాతన ధర్మ సంప్రదాయంలో శక్తి ఆరాధనకు ప్రత్యేక స్థానం ఉంది. ఆ శక్తి రూపాల్లో అత్యంత పవిత్రం.. శ్రీ బాలా త్రిపురసుందరి దేవి. అమ్మవారు శ్రీ విద్యా ఉపాసనలో బాలరూపిణి తల్లి స్వరూపంగా, విశ్వాన్ని కాపాడే కరుణామయి శక్తిగా ఆరాధించబడుతున్నారు. బాలా త్రిపురసుందరి దేవి చిన్న వయసులోనూ సర్వజ్ఞత, సర్వశక్తులను కలిగి ఉన్న దివ్యరూపిణి. అమ్మవారి రూపం బాలిక వలె సుందరంగా ఉండటమే కాక, ఆ రూపంలో అంతులేని దైవ గాంభీర్యం నిక్షిప్తమై ఉంటుంది. త్రిపురసుందరి అనే పదమే మూడు లోకాలను తన సౌందర్యం, శక్తి, కరుణతో ఆకర్షించే తల్లిని సూచిస్తుంది. భక్తుల జీవితంలో సౌఖ్యం, ఐశ్వర్యం, జ్ఞానం ప్రసాదించడమే ఈ అమ్మవారి అవతారం లక్ష్యం. ప్రత్యేకంగా బాలరూపంలో దర్శనమివ్వడం ద్వారా నిర్దోషత్వం, పావిత్య్రం, సులభ సాంద్రతను మానవాళికి బోధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. బాలా త్రిపురసుందరి దేవిని ఆరాధించడం ద్వారా.. విద్యా, బుద్ధి, వాక్చాతుర్యం లభిస్తాయని.. జీవితంలో అడ్డంకులు తొలగిపోతాయని.. కుటుంబంలో సౌఖ్యం, శాంతి నెలకొంటుందని.. ఆధ్యాత్మిక సాధనలో ఉన్నవారికి సత్వర సాఫల్యం వస్తుందని భక్తుల విశ్వాసం.బాలా త్రిపురసుందరి రూపం మనకు ఒక శాశ్వత సందేశం ఇస్తుంది. శక్తి వయసుతో కాక, ఆత్మస్వరూపంతో నిర్ణయించబడుతుంది. చిన్నారి రూపంలోనూ మహా శక్తి దాగి ఉంటుందని తల్లి చూపిస్తుంది. ఇది మానవునికి వినయం, పావిత్య్రం, శక్తి ఈ మూడు ఒకేసారి ఎలా కలిసివుండగలవో బోధిస్తుంది.భక్తుల హృదయాలను ఆకర్షిస్తూ, కరుణాస్వరూపిణిగా కాపాడే బాలా త్రిపురసుందరి దేవి ఆరాధన, నేటికీ విశేషంగా కొనసాగుతోంది. ఆమె అవతారం భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని అందించడమే కాక, నిత్యజీవితంలో సౌభాగ్యానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఇకపోతే అమ్మవారికి పూలతో అర్చన చేయడం ఆనవాయితీ.నవరాత్రి సమయంలో దుర్గాదేవికి ఎర్ర మందార పువ్వులను అర్పిస్తారు. ఎందుకంటే ఎరుపు రంగు ధైర్యం, బలం, శక్తిని సూచిస్తుంది. మందారాన్ని దుర్గాదేవికి ఇష్టమైన పువ్వుగా భావిస్తారు. ఇంకా, ఇది కోరికలను నెరవేరుస్తుందని, విజయం, శ్రేయస్సును తెస్తుందని నమ్ముతారు. ఎరుపు మందార పువ్వు దుర్గాదేవి ఉగ్ర శక్తిని సూచిస్తుంది. ఈ పువ్వును సమర్పించడం వల్ల అమ్మవారు తమకు శక్తిని ప్రసాదిస్తారని భక్తుల నమ్మకం. దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, భక్తుల కోరికలు నెరవేరుతాయి. వారు జీవితంలో విజయం పొందుతారు. మందార పువ్వును సమర్పించడం వల్ల కుటు-౦బంలో ఆనందం, శ్రేయస్సు, సంపద, అదృష్టం పెరుగుతాయి. ఈ పువ్వును సమర్పించడం వల్ల ప్రతికూలత తొలగిపోతుంది. ఇంట్లోకి సానుకూల శక్తి వస్తుంది. మందార పువ్వు ప్రేమ, ఆప్యాయతకు చిహ్నం, కాబట్టి దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, ఒక వ్యక్తి నిజమైన ప్రేమ, ఆనందాన్ని పొందుతాడు.అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు భారీగా చేరుకున్నారు... పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

---

### బాసరలో ఘనంగా

## శరన్నవరాత్రి

### వేడుకగా ఉత్సవాలు ప్రారంభం

### చిన్నారుల అక్షరాభ్యాసాలకు రద్దీ

**నిర్మల్,సెప్టెంబర్22:** ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు సోమవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. తొలిరోజు అమ్మవారు శైలపుత్రిగా దర్శనమిచ్చారు. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి.



వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నక్షత్రం నవరాత్రుల్లో రావడం విశేషం. ఇందు కోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు తమ చిన్నారులకు పెద్ద సంఖ్యలో అక్షరశ్రీకారాలు జరిపించనున్నారు. ఇకపోతే దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలతో మండపాలు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లావ్యాప్తంగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన పూజలు చేస్తారు.

---

## ఓటుకు నోటు కేసు.. సుప్రీంలో వాదనలు పూర్తి.. తీర్పు రిజర్వ్

/హైదరాబాద్: ఓటుకు నోటు కేసు కేసుపై సుప్రీంకోర్టు సోమవారం విచార జరిపి, తీర్పును రిజర్వు చేసింది. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎఫ్ఐఆర్‌లో, ఛార్జిషీట్ లో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు వెల్లడించారు. కేసు ప్రాథమిక దశలోనే నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిందని చెప్పారు. కేసులో కీలక నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయటం మొత్తం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసి దర్యాప్తు కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.కాగా, జెరూసలెం మత్తయ్య తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించిన తరువాతే ఉత్తర్వులు ఇచ్చిందని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం





దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసులో సిఎం ఉన్నా నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టి వేయటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయటం అభినందనీయమన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి స్పందిస్తూ అది రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత అని పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కాంతారా చాప్టర్ 1 ట్రైలర్ విడుదల

2022లో రికార్డు సృష్టించిన 'కాంతర'.. మరోసారి దాన్ని రిపీట్ చేసేందుకు సిద్ధమైంది. దీనికి ప్రీక్వెల్‌గా 'కాంతార చాప్టర్ 1' తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. రిషబ్ తన నటనతో ఆకట్టుకుంటున్నారు. రుక్మిణి వసంత్ మహారాణి పాత్రలో కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. శాండల్‌వుడ్ మల్టీ టాలెంటెడ్ సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు రిషబ్ శెట్టి. కాంతార సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన రిషబ్ శెట్టి ప్రస్తుతం స్వీయ దర్శకత్వంలో కాంతార చాప్టర్ 1లో నటిస్తున్నాడు. ఈ మూవీ అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది రిషబ్ శెట్టి టీం.




# దుల్కర్ నా బెస్ట్ ఫ్రెండ్

## కొత్తలోక హీరోయిన్ కళ్యాణి



మలయాళీ బ్యూటీ అయినప్పటికి కల్యాణి ప్రియదర్శన్ తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం.హలో, చిత్రలహరి, రణరంగం సినిమాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ భామ, తాజాగా విడుదలైన 'కొత్త లోక'లో సూపర్ ఉమెన్ పాత్రతో అలరించింది. ఇంతవరకు ప్రధానంగా సరదా పాత్రలు చేసిన ఆమె, ఈ సినిమాలో తొలిసారి యాక్షన్ సీన్లలో కనిపించడం ప్రత్యేకం. అయితే ఇటీ–వల ఇంటర్వ్యూలో కల్యాణి తన కెరీర్‌తో పాటు– వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంది. మా స్వస్థలం కేరళ అయినప్పటికీ నేను చెన్నై లో పుట్టి పెరిగాను. అమ్మానాన్న ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే షూటింగ్ సెట్స్ వాతావరణం నాకు పరిచయం. అక్కడి నుంచే సినిమాలపై ఆసక్తి పెరిగింది. 2017లో 'హలో' ద్వారా టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టాను. అప్పటి వరకు ఎక్కువగా లైట్ హార్టెడ్ రోల్స్ మాత్రమే చేసాను. కానీ 'కొత్త లోక' కోసం నేను ఆరు నెలలు స్పెషల్ ట్రైనింగ్ తీసుకుని యాక్షన్ సీక్వెన్స్ చేశాను. ఇది నాకు కొత్త అనుభవం అని చెప్పింది. అలాగే తన స్నేహితుడు దుల్కర్ సల్మాన్ గురించి మాట్లాడుతూ.. సినీ ఇండస్ట్రీలో నాకు దుల్కర్ బెస్ట్ ఫ్రెండ్. నాకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా, లేదా ఏదైనా సలహా కావాలన్నా మొదటి ఫోన్ దుల్కర్‌కే చేస్తాను. ఆయన నాకు చాలా సపోర్ట్‌గా ఉంటారని చెప్పి తన బంధాన్ని బయటపెట్టింది. కల్యాణి ప్రస్తుతం మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటూ, విభిన్న పాత్రల ద్వారా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలని ప్రయత్నిస్తోంది.

# మీ ప్రేమాభిమానాలే ఇంతవాడిని చేశాయి

## 47 ఏళ్ల చిత్ర ప్రయాణంపై చిర్ ఎమోషన్




తన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై నేటికి 47 ఏళ్లు అయిన సందర్భంగా అగ్ర కథానాయకుడు చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఆ చిత్రాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. నటుడిగా తనకు ఈ చిత్రం ప్రాణం పోసిందన్నారు. 22 సెప్టెంబర్ 1978.. కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే నేను 'ప్రాణం ఖరీదు' చిత్రంతో మీకు పరిచయమయ్యాను. ఈ సినిమా విడుదలై నేటికి 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ సినిమా ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు ఎప్పుడూ కృతజ్ఞుడినై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే.. అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమే. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవ మర్యాదలు నావి

కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చిరంజీవి కథానాయకుడిగా నటించిన తొలి చిత్రం 'పునాది రాళ్లు'. అయితే, ఆ తర్వాత నటించిన 'ప్రాణం ఖరీదు' ముందుగా విడుదల కావటం గమనార్హం. కె.వాసు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో చిరు నరసింహ అనే పాత్రను పోషించారు. రావుగోపాలరావు, జయసుధ, చంద్రమోహన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరుకు సోషల్ మీడియాలో సినీ ప్రముఖులు, అభిమానులు శు భాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్ రావిపుడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు'లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది ప్రేక్షకుల ముందుకురానుంది . అలాగే వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర'తో సందడి చేయనున్నారు. 2026 వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ రెండింటితో పాటు– శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు సినిమాలు లైనప్‌లో ఉన్నాయి.

# 'బ్రహ్మానందం' పాపులర్ డైలాగ్‌తో సాంగ్




ప్రియదర్శి నిహారిక ఎన్ఎమ్ కలిసి నటిస్తోన్న కొత్త చిత్రం 'మిత్ర మండలి'. కామెడీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు విజయేందర్ తెరకెక్కించారు. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాంగ్‌ను విడుదల చేశారు. 'జంబర్ గింబర్ లాలా' లిరిక్స్‌తో ఉన్న ఈ సాంగ్ అందరినీ మెప్పించేలా ఉంది. శ్రీనువైట్ల తెరకెక్కించిన 'వెంకీ' సినిమాలో గజాలా పాత్రలో బ్రహ్మానందం తన కామెడీతో అదరగొట్టారు. ఆ మూవీలో 'జంబర్ గింబర్ లాలా' అంటూ బ్రహ్మీ పాడే సాంగ్ ఇప్పటికీ సోషల్‌మీడియాలో తెగ వైరలవుతోంది. తాజాగా ఇదే లైన్‌తో ఏకంగా సాంగ్ లో వాడారు. హీరో ప్రియదర్శి, 'మ్యాడ్' ఫేమ్ విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం మిత్ర మండలి. ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్‌గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే వ్యవహరిస్తున్నారు. 'మిత్ర మండలి' అనేది స్నేహం ప్రధానంగా నడిచే కథ. ఇది ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని అందించనుంది. అక్టోబర్ 16న ఈ చిత్రం విడుదల కానుంది.




# పవన్ కల్యాణ్ "ఓజీ" తుపాను మొదలైంది..

## ఫైనల్ ట్రైలర్‌తో మాస్ హంగామా !

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిన్న (సెప్టెంబర్ 21) జరిగిన ఓజీ ప్రీ–రిలీజ్ ఈవెంట్ అభిమానులకు మరచిపోలేని తీపి జ్ఞాపకాన్ని అందించింది. ఈ ఈవెంట్‌లో ట్రైలర్ రిలీజ్ చేయాలని మేకర్స్ భావించిన పూర్తి వర్క్ కాకపోవడం వలన పోస్ట్ చేయాలని అనుకున్నారు. కాని పవన్ కళ్యాణ్ సూచన మేరకు అప్పటి వరకూ రెడీ అయిన ట్రైలర్‌ను అక్కడే విడుదల చేయడం జరిగింది. ఇక కొద్ది సేపటి క్రితం ఫైనల్ వెర్షన్ "ఓజీ" థియేట్రికల్ ట్రైలర్ విడుదలైంది. ఇది విడుదలవ్వగానే సోషల్ మీడియాను, సినిమా వర్గాలను పూర్తిగా షేక్ చేస్తోంది. దర్శకుడు సుజీత్ ఫుల్ మేకోవర్, తమన్ అదిరే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పవన్ కళ్యాణ్ పవర్‌ఫుల్ డైలాగ్స్, విలన్ లుక్స్ ఈ ట్రైలర్‌ను కొత్త రేంజ్‌కి తీసుకెళ్లాయి. ట్రైలర్‌లో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ అవతారం, స్టైల్ , తమన్ మ్యూజిక్ , రిచ్ విజువల్స్ , క్లాస్ టు మాస్ పాకేజింగ్, చివర్లో పవన్ చెప్పిన "నా కొడకల్లారా..!" పంచ్ డైలాగ్ పూనకాలు తెప్పిస్తున్నాయి. ఈ డైలాగ్ విన్నవెంటనే అభిమానుల్లో గూస్‌బంప్స్ పుట్టించడంతో పాటు, ట్రైలర్‌కు ఊహించని రేంజ్‌లో బజ్ తీసుకొచ్చింది. గతంలో "లాస్ట్ పంచ్ మనదైతే వచ్చే కిక్కే వేరప్ప" లాంటి డైలాగ్ ఎంత హైప్ తీసుకువచ్చిందో, ఇదీ అదే స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.ఏపీ డిప్యూటీ సీఎం పదవి చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి ఈ స్థాయి మాస్ యాంగిల్ రావడం అభిమానుల్లో సంబరాలు తెచ్చిపెట్టింది. రాజకీయంగా బిజీగా ఉన్నప్పటికీ, పవన్ తన అభిమానుల కోసం, "ఓజీ" చిత్రాన్ని పట్టుదలగా తీసుకొని పూర్తి చేశాడు. సినిమా పై ఆయన ఉన్న డెడికేషన్ ట్రైలర్‌తో తెలిసిపోతుంది.

ప్రస్తుతం "ఓజీ" ట్రైలర్ ట్రెండింగ్‌లో టాప్‌లో ఉంది. ట్విట్టర్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ప్రతి ప్లాట్‌ఫామ్‌లోనూ "ఓజీ" ట్రైలర్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. చాలామంది ఫ్యాన్స్, సినీ విశ్లేషకులు ఒకే మాట అంటున్నారు .."ఇది తొలిరోజే ?100 కోట్లు రాబట్టే సినిమా!" అని కామెంట్ చేస్తున్నారు. సెప్టెంబర్ 25న, విజయదశమి కానుకగా "ఓజీ" గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది. విడుదలకు ముందే ఈ స్థాయిలో హైప్ ఉండడం సినీ ఇండస్ట్రీకి ఒక పెద్ద విషయమే. "గెట్ రెడీ%ా% పవన్ కళ్యాణ్ 'ఓజీ'తో తెరపై మాస్ తుఫాన్‌ను ఎవరూ ఆపలేరు అంటూ అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613